Regd No M 1118

సంపుటం 49 సంచిక 25

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శుక్రవారం 27-4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రపత్రిక దినపత్రిక
ఆదివారపు సంచికతో సహా

	రు	పైసలు
శంభత్సరం చందా	28	00
అర్ధ శంభత్సరం చందా	14	00
మూడు నెలల చందా	7	00
నెల చందా (పోస్టుద్వారా)	2	50
విడిప్రతి సాధారణ దినములలో		7
ఆదివారపు దినపత్రిక		13

(చందాలు ముందుగా చెల్లింపబడవలెను)



పసిఫిక్‌లో అమెరికా అణ్వస్త్రపరీక్షలపట్ల ప్రపంచదేశాల నిరసన

మానవజాతికి మహాపచారమని రష్యా విమర్శ: ఆయుధాల పోటీకి మళ్లీ అంకురార్పణేనని పలువురి హెచ్చరిక

స్వేచ్ఛాప్రపంచరక్షణకు తమ చర్య తప్పనిసరని అమెరికా విదేశాంగమంత్రి రస్క్ సమర్థన

కెనెడీతో చర్చలకు మాక్మిలన్ ప్రయాణం· జెనీవా సభలో ఒప్పందం కుదుర్చుకోవాలని కెనడా, నార్వే ప్రధానుల విజ్ఞప్తి

లండన్, ఏప్రిల్ 26:

అమెరికా తిరిగి వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలు ప్రారంభించడం మారణ స్త్రీల ఉత్పత్తిపోటీని ప్రోత్సహించడమే నని దేశదేశాలవారు ఇవాళ నిరసించారు.

భారతప్రధాని శ్రీ నెహ్రూ విజ్ఞప్తిచేసినా పాటించక అణ్వస్త్రపరీక్షలు అమెరికా మొదలుపెట్టడం శోచనీయమని జెనీవాలో భారతప్రతినిధి ఆర్థర్ లాల్ విమర్శించారు

ఇది మానవజాతిపట్ల ఘోరమైన నేరమని రష్యా గర్హించింది అమెరికాచర్యను నిరసిస్తూ, జపాన్ ఈ ఉదయం తీవ్రమైన అభిక్షేపణ తెలియజేసింది

కెనెడీ నిర్ణయం బాలా విషాదకరమైనదిగని విశేష ప్రచారంగల బ్రిటిష్ పత్రిక 'డెయిలీ మిర్రర్' వ్యాఖ్యానించింది స్వీడిష్ ప్రధాని ఎర్లాండర్ అమెరికా చర్యకు విచారం వెల్లడిస్తూ జెనీవా మహాసభ అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై త్వరలో ఒక నిర్ణయానికి రావాలని విజ్ఞప్తి చేశారు నార్వే ప్రధాని కూడా అమెరికా చర్యకు విచారం వెల్లడించారు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ సైనికంగా అమెరికా బలవత్తరంగా ఉండి స్వేచ్ఛాప్రపంచంపై ఎప్పుడూ కన్నెత్తి చూడకుండా కాపాడాలని నిశ్చయించుకున్నది గాబట్టి ఈ పరీక్షలు పునః ప్రారంభించినట్లు సమర్థించుకున్నారు

ఇలాగా బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ మాక్మిలన్ కెనెడీతో మాటాడబోయే న్యూయార్క్ విశ్వేశాలు ఇటు లండన్‌లో, అమెరికన్లు తమ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ, అమెరికా రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు చేస్తున్నారు

తొలిగా బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ మాక్మిలన్ కెనెడీతో మాటాడబోయే న్యూయార్క్ విశ్వేశాలు ఇటు లండన్‌లో, అమెరికన్లు తమ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ, అమెరికా రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు చేస్తున్నారు

అణ్వస్త్రాలఉత్పత్తిపోటీమళ్లీ ఉధృతం (ప్రారంభమైనట్లయింది అయితేనేం తమ విషయం పరిణామానికి, కారణమేమి కాకపోతే, కృత్రిమేమని ప్రపంచం [illegible]

కూర్చు యూనకో లో, కూర్చు జర్మన్ వార్తాసంస్థ ఎడిటర్ అమెరికా చర్య, మానవజాతి చరిత్రలో మహా జాగురూకమైన నేరంగా పేర్కొన్నది పుట్టిబడబోయేవాళ్ళను, పుట్టబోయేవాళ్ళను హత్యచేయడం గాక మరేమీ కాదని విమర్శించింది

స్వీడిష్ ప్రధాన మంత్రి శ్రీ ఎర్లాండర్ అమెరికా అణ్వస్త్ర పరీక్షల ప్రారంభంపట్ల విచారం వెలుబుచ్చుతూ, జెనీవా నిరాయుధీకరణ మహాసభ, అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై త్వరగా ఒప్పందం కుదుర్చుకోవడం యత్నించాలని విజ్ఞప్తిచేశారు

"నిరుడు శీతల ఋతువులో రష్యా అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించినప్పుడే ఇది మళ్లీ కొత్తగా అణ్వస్త్రాల పోటీకి దారితీస్తుందని స్వీడన్ భయపడింది అభయం నిజమేనని నేడు ఋజువైంది" అని శ్రీ ఎర్లాండర్ అన్నారు

"పసిఫిక్‌లో అమెరికా అణ్వస్త్ర పరీక్షల ప్రారంభంపట్ల ఈ దేశంలో అందరూ విచారిస్తారు అంతర్జాతీయ నిషేధ ఏర్పాట్లకు రష్యా ఒప్పుకోనందుకే అమెరికా ఈ పరీక్షలు ప్రారంభించింది అణ్వాయుధ ఏర్పాట్లతో అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి ఒప్పందం కుదిరితే అణ్వాయుధాల ఉత్పత్తిలో కొత్త పోటీకి అంకురార్పణ అయింది" అని హెచ్చరించింది రష్యాలోనే అణ్వస్త్ర పరీక్ష నిషేధపువంధి ఒడంబడిక కుదిరితే అఖరుక్షణంలోనైనా పరీ అణ్వస్త్ర పరీక్షలు విరమిస్తామంటూ కెనెడీ ఇచ్చిన హామీ అర్థంలేనిదని తేలిపోయింది" అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించడం చూస్తే, పాశ్చాత్యుల ఎంతటి ఝూటాకోరులో, వాటి మాటలతో ఎంత అబద్ధాలో తేలిపోయింది "

"పసిఫిక్‌లో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై 18 రాజ్యాల చర్చలు ప్రారంభమైనది లగాయతూ, వాషింగ్టన్ లండన్ ప్రతినిధులు, కాలవ్యవధుంటే ఏ క్షణంలోనైనా ఒప్పందంపై సంతకాలు చేసి ఉండవచ్చును దీనికోసం భగవంతుణ్ణి ప్రార్థించాల్సిన పనిలేదు న్యాయాన్ని, హేతువాదాన్ని అలక్ష్యం చేసి, కోటానుకోట్ల ప్రజల అభిప్రాయాన్ని మన్నించి, చిత్తశుద్ధితో, రాగద్వేష విరహితంగా సోవియట్ వైఖరిని తిలకించి కార్యాల వైఖరిని అర్థంచేసుకునిఉంటే బాగుపడేదేమో" అని టాస్ వ్యాఖ్యానించింది.

బ్రిటిష్ పత్రిక వ్యాఖ్య

బ్రిటన్‌లో విశేష ప్రచారంగల డెయిలీ మిర్రర్ దినపత్రిక అమెరికా అణ్వస్త్ర పరీక్షలపై సంపాదకీయం వ్రాస్తూ "వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలు ప్రారంభించాలని కెనెడీ చేసిన నిర్ణయం నిజంగా దుర్దినమైనది, ఈ నిర్ణయంవల్ల రష్యాదే పైచేయి కాగల ప్రమాదం ఉంది" అని పాశ్చాత్య ప్రధాని లాంగే అన్నారు

జెనీవా ప్రధానమంత్రి ఎగ్గో కాంట్ మన్ తగిన తగాదీ ఏర్పాట్లపై అణ్వస్త్ర పరీక్షల నిషేధంతోపాటు సార్వత్రిక నిరాయుధీకరణ ఒప్పందం కుదుర్చుకోగలగటంలో ప్రపంచానికి ఇదివరకటికన్నా ఎక్కువగా తమదేశం సహాయపడాల్సి ఉంటుందన్నారు ఇదివరలో అణ్వస్త్రపరీక్షలు ఆపుతూ చేసుకున్న ఒప్పందాన్ని రష్యా భంగంచేసి అలజడి కలిగించింది అమెరికాకూడా ఎప్పుడో ఒకప్పుడు ఈ పరీక్షలు ప్రారంభిస్తుందని అనుకున్నదే' అన్నారాయన

కోపెన్‌హాగన్‌లో 50 మంది అణ్వస్త్ర వ్యతిరేకులు, అమెరికా రాయబారి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు జరిపారు

లండనులో అమెరికన్‌ల ప్రదర్శన

లండనులోని గ్రాస్‌వెనార్ స్క్వేర్‌లోని అమెరికన్ రాయబారి కార్యాలయం వద్ద అమెరికన్ పౌరులు తమ ప్రభుత్వం ప్రారంభించిన అణ్వస్త్ర పరీక్షలకు అసమ్మతి తెలుపుతూ ప్రదర్శనలు చేశారు డజన్‌మంది పోలీసులు కార్యాలయమునకు ముందు కాపలా వున్నారు రాత్రి 8 గంటలకు 14 మంది అమెరికన్‌లు - అంతా ఇంగ్లాండులో వున్న విద్యార్థులు, కార్యాలయం ప్రక్క నున్న కాలిబాటపై అటూ ఇటూతిరుగుతూ ప్రదర్శన సాగించారు

న్యూయార్కులో బ్రిటిషు ప్రధాని

బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ మాక్మిలన్, ఎపంద సమస్యలపై కెనెడీతో మాటాడటంకోసం వాషింగ్టన్ వెడుతూ, ఇవాళ న్యూయార్క్ నగరానికి విచ్చేశారు శుక్రవారందాకా న్యూయార్క్‌లో ఉంటారు,

బిడిల్ ఆడీ విమానాశ్రయంలో BOAC గానే, సమితిలోని అమెరికా ప్రతినిధి వర్గాయకుడు శ్రీ అడ్లాయ్ స్టీవన్‌సన్, బ్రిటిష్ రాయబారి, సమితిలోని బ్రిటిష్ ప్రతినిధి వర్గాయకుడు స్వాగతమిచ్చారు

పరీక్షలు ప్రారంభం

వాషింగ్టన్ ఏప్రిల్ 26

వాతావరణంలో తలపెట్టిన అణ్వస్త్ర పాటవపరీక్ష పరంపరలో మొదటిదిగా అమెరికా నిన్న పసిఫిక్‌లో బ్రిటన్‌కు చెందిన క్రిస్టమస్‌దీవివద్ద అణ్వాయుధాన్ని పేల్చినట్లు అణుశక్తి సంఘం ప్రకటించింది

క్రిస్టమస్ దీవివద్ద ఒక విమానం నుంచి మామూలు కక్షిగల అణ్వాయుధాన్ని జారవిడిచినట్లు అమెరికా అణుశక్తి సంఘం ఇక్కడ చేసిన ప్రకటనలో గలదు 20 వేల మొదలు 10 లక్షల టన్నుల టి.ఎన్.టి (డైనమైట్ పదార్థం)తో సమానమయిన విధ్వంసకశక్తి ఆ అస్త్రానికి కలదని అందవాచేశారు

ప్రయోగం జయప్రదమని ప్రభుత్వ వర్గాలు తెలియజేసినవి

భారతి కాలమానం ప్రకారం నిన్న రాత్రి 9-15 గంటలకు అణ్వస్త్రం పేల్చబడినట్లు అధికారప్రకటన తెల్పుతున్నది

ప్రస్తుత పరీక్షలవల్ల మృత్యుధూళి పరిసరాలకు తక్కువగా పడేందుకు జాగ్రత్త తీసుకోవలసినదని, ఏమైనా నిజానికు రష్యా జరిపిన పరీక్షలవల్ల పడిన దానికంటె చాలా చాలా తక్కువ పతనం కాగలదని అణుశక్తి సంఘం విడి ప్రకటనలో పేర్కొన్నది.

పరీక్షలకు శ్రీ కెనెడీ ఉత్తరువు చేసిన కొద్ది గంటలలోనే ఈ పరంపరలో మొదటి అణ్వస్త్రం పేల్చబడింది

అణ్వాయుధ పరీక్షా నిషేధంపై ఒప్పందానికి రష్యాఇప్పుడు తన సమ్మతి తెలిపినా అమెరికా తమ తలపెట్టిన కార్యక్రమం ప్రకారం వాతావరణంలో పరీక్షలు ప్రారంభించక తప్పదని విదేశాంగశాఖా ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ ఇంతకుముందు వాషింగ్టన్‌లో ప్రకటించారు

కనుక రష్యాతో ఒప్పందం సాధ్యపడగలదనే ఆశాభావంతో ఇంతకాలం వేచివున్నామని, అది నిరర్థకం కాగా పరీక్షలు జరుపక తప్పలేదని కూడా ఆయన విశదపరిచారు

పత్రికా విలేకరులతో ఆయన గోప్యజరుపుతూ కట్టుదిట్టాలు అవసరమయినీలు లేకుండా పరీక్షా విరమణకు సమ్మతించడం మంచిదికాదని అమెరికా తెలుసుకొన్నదని చెప్పారు.



తమ సోదరి శ్రీమతి విజయలక్ష్మితో ప్రధాని నెహ్రూ నాల్గురోజుల విశ్రాంతికై డెహ్రాడూన్ వెళ్ళారు పాలం విమానాశ్రయంవద్ద పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ప్రభృతులు వీడ్కోలు చెప్పారు

"పాపం ఎవడో పుణ్యాత్ముడు"

డెహ్రాడూన్‌కు నెహ్రూ రాక

దారిలో హరిద్వార్ సందర్శనం

డెహ్రాడూన్ ఏప్రిలు 26 మూడు రోజుల విశ్రాంతికై ప్రధాని శ్రీ నెహ్రూ డెహ్రాడూన్ వస్తూ హరిద్వారాను సందర్శించారు గంగానదీ పవిత్రమైన మండుపాలను కొత్తగట్టాలను ఆయన మూగారు హరిద్వార కు 8 మైళ్ళ దూరంలోగల సప్తర్షి ఆశ్రమంలో సాధువులు శ్రీ నెహ్రూ సుగుణ తిలకమంచి, ప్రసాదమిచ్చారు వయోవృద్ధుడైన ఒక సాధు నెహ్రూ దగ్గరికి వచ్చి చేతులు జోడించి "ఓం నమశ్శివాయ" అని అభివాదం చేశాడు నెహ్రూ పూరుకున్నారు సాధు తిరిగి మరింత గంభీరంగా 'ఓం నమశ్శివాయ' అని పంచాక్షరీ పునశ్చరణ చేశాడు నెహ్రూ కొద్ద తిటపటాయించి వెంటనే "ఓం నమశ్శివాయ" అని సాధువుకి నమస్కరించారు సాధువు నిండుగా నవ్వి నిష్క్రమించాడు

శ్రీ నెహ్రూకు డెహ్రాడూన్ నగర వాసులు హారతులతో నివేదిచి స్వాగతమిచ్చారు ఆయనకూడా, పోదరి శ్రీమతి విజయలక్ష్మి, పశ్చిమబెంగాలు గవర్నరు శ్రీమతి పద్మజానాయుడూ వున్నారు 48 మైళ్ళ మార్గం పొడుగునా రైతులు గ్రామస్థులు ఆయనను జైజైధ్వానాలతో అభివందించారు డొయాలాలో అనేకోట ఆయన కారు దిగిపోయి పిల్లలతోపాటు కొన్ని గజాలు నడిచారు కూడా ఢిల్లీనుంచి షెహరాన్‌పూర్ కు విమానంలో వచ్చి హరిద్వార్ లో భోజనమనేసి కారులో బయలుదేరి ఆయన డెహ్రాడూన్ వచ్చారు

చిత్రాలు ఏప్రిల్ 26 ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ చిత్రాలు జిల్లా హార్టీకల్చర్ కొండలో పేపనివిడాకాం చేయుటకు ఈ నెల 30 న లేదిన విచ్చేసి మే 7 న లేదివరకు అచ్చట వుంటారని తెలిసింది. (స్వ వి)

రైల్వేలు అభివృద్ధిచెందాలంటే చార్జీలు పెంచడం తప్పనిసరి

లోక్‌సభలో రైల్వేమంత్రి స్పష్టీకరణ: ఖర్చులు తగ్గించే వీలులేదని సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

రైల్వే ప్రయాణచార్జీలను, రవాణారేట్లను పెంచటం "తప్పనిసరి, తప్పించజాలనిది", అని రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు సాధారణ రాబడి పట్ల తనవిధులు నిర్వర్తించాలన్నా, అభివృద్ధి పనులతో సాగిపోవాలన్నా ఇది చాలాఅవసరమని స్పష్టంచేశారు

1962 63 రైల్వేబడ్జెట్‌పై మూడు రోజుల చర్చకుసమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు

"జాగ్రత్తగా చేయవున్న పనులలోను, నిర్వహణలోను, ఖర్చుతగ్గించివెయ్యడం సాధ్యంగాదు డిప్రీసియేషన్ రిజర్వు నిధికి సాలీనా చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గించడంగాని, సాధారణ రాబడులకు చెల్లించాల్సిన దానిపై మూరటోరియం ప్రకటించడంగాని ఎలాసాధ్యం?"

"జాగ్రత్తగా పరిశీలించాకనే ఈ హెచ్చింపు నిర్ణయించాం సాధ్యమైనంతవరకు పడుదృష్టితోనే వ్యవహరించాం రవాణారేట్ల హెచ్చింపువల్ల ధరల పెరుగుదల అంతగా కనిపించదు అయితే ప్రయాణచార్జీల పెరుగుదల వల్ల కలిగే భారం మాత్రం చాలా పరిమితంగా వుంటుంది '

"కొనలసిన అదనపునిధులు పరుగుమార్గులగలగాలంటే, కేవలం ప్రధాన, ద్వితీయ, శ్రేణి అధికారులకే జీతాలు తగ్గించి వేయడం వల్లను టిక్కెట్లులేని ప్రయాణాలనిరోధానికి మరింత గట్టి చర్యలు తీసుకోవడము, చాలదు అధికారుల జీతాలు రు.5-6 కోట్లు మధ్యవుంటుంది పనానికి పనం వారిజీతాలు కోసివారు 2 కోట్లు మించి రాదు "

"రవాణారేట్ల హెచ్చింపు వల్ల కలిగేభారం అంతా ఎక్కువమీ కాదు రుపాయి అయితే టన్నుకు 105 న పైమించదు సర్జీ తదూరం దాటిన సిదపరిపరేసున్న హెచ్చింపు కు ఎక్కువదూరం పరుగులు పంపేవారు హర్షించవలసి వుంటుంది

"ఆహారధాన్యాల ధరలు పెరుగుతూ యున్న వాదనను అమోదించలేము మణుగు 1 కి 4 న పై మూడిమే అదనంగా పడుతుంది ఇదివరకే ఈ ఆహారధాన్యాల విషయంలో కొన్ని మినహాయింపులు ఇచ్చివున్నాం టన్ను 1 కి రూపాయి పెరుగుదల అనేది 160 కి మీ దూరం దాటితేనే వర్తిస్తుంది "

ఈ హెచ్చింపుకూడా ప్రధాన ద్వితీయ తృతీయ తరగతులమధ్య న్యాయంగా పంపిణీ చేయబడినది దీనివల్ల మూడవ తరగతి ప్రయాణీకుడు పగటున చెల్లించే అదనపుఛార్జీ 17 న పై "

పాకిస్తాన్ బందిపోటు ముఠాల నిర్మూలనం

లోక్‌సభలో దేశీయాంగమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 పాకిస్తాన్‌వైపు నుంచివస్తూ భారత ధూళాకంలో దోపిడీలు పాల్గొనిస్తూ 15 బందిపోటు ముఠాలలో అరుముఠాలను నిర్మూలించి వేయడమైందని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు

పాకిస్తాన్‌లో తలదాచుకుంటూ ఇంకా దోపిడీలు సాగించే ముఠాల నిర్మూలనవిషయమై అనేకసార్లు పాకిస్తాన్ పోలీసు అధికారులతో చర్చించాము కాని, ఇంతవరకూ ఆ చర్చలకు ఫలితం కన్పించలేదని, దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ బి ఎన్ దాతార్ చెప్పారు

అధికారుల స్థాయి చర్చలు నిష్ఫలమైనప్పుడు, ఖైదీలమార్పిడి ఒప్పందం సరించి, ముంతులుస్థాయిలో మీ రెండుకు చర్చించలేదని ఒక సభ్యుడు దేశీయాంగమంత్రిని ప్రశ్నించగా, ఇంతవరకూ తీసిమయంలో జరిగిన పని సంతృప్తికరంగాలేదని, సంప్రదింపుల వల్ల ఫలితం ఉంటుందని తెలిస్తే, తగిన సమయం వచ్చినప్పుడు ఈసమస్య ఎత్తుకుంటామని శ్రీ శాస్త్రి జవాబు చెప్పారు

1962 మార్చిలో రాజస్థాన్‌లో బందిపోటు చేసినది జగ్ మహాల్ సింగ్ ముఠాయేనని శ్రీ బి ఎన్ దాతార్ వెల్లడించారు

గవర్నర్ రాక

విజయవాడ, ఏప్రిల్ 26 రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు హైదరాబాదు నుండి విమానంలో ఇక్కడికి వచ్చారు.

మానవజాతికి సోషలిజం సర్వోదయం రెండూ ముఖ్యం

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మహాసభలో శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షోపన్యాసం

విజయవాడ, ఏప్రిల్ 26:

ప్రజలను రక్షించడానికి సోషలిజం అవసరమని, సర్వోదయము మానవలోకపు శాశ్వత ఆశయమైన సనాతనధర్మమని, సోషలిజం కాలమునకు ప్రతీకమైన యుగధర్మమనీ, ఈ రెండూ ఒకదానికొకటి అనుబంధములవంటివని శ్రీ వి రామచంద్రారెడ్డి బెజవాడలో జరుగుతున్న 4 వ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనములో అధ్యక్షోపన్యాసమిస్తూ అన్నారు.

శ్రీ రెడ్డి, ఆచార్యవినోబా భావే భూదానోద్యమాన్ని ప్రారంభించి నప్పుడు మొట్టమొదట దానంచేసినవాడన్నుడు ఆయన తమ ఈ అధ్యక్ష పన్యాసంలో సర్వోదయంవల్ల ప్రజాస్వామ్యవికేంద్రీకరణకి మార్గమేర్పడిందనీ యిప్పుడు సర్వోదయము నూతన ఆశయములను, లక్ష్యములను పంపాలనీ చేసుకోవలసిన స్థితికి తచ్చినదని కూడా చెప్తారు

ఆయన యింకా యిలా అన్నారు "ప్రస్తుత ప్రపంచ సంఘర్షణలో భారతదేశము అతిశీలము, శాంతియూ అయిన స్థానాన్ని ఆక్రమించుకొని వుండాలి శాంతి, ప్రేమ, ఏకప్రపంచమనే పంచశీలాన్ని భారతదేశము ప్రత్యేకంగా ప్రపంచానికి వినిపిస్తున్నది అందువలన భారతదేశము సర్వప్రపంచానికి ఒక నూతన సామాజిక ధర్మాన్ని, రాజకీయ ధర్మాన్ని పరిమార్గం చేసి దానిని [illegible] చేయవలసి వున్నది

ఈ సందర్భంలో శాంతిసేవను గురించిన ఆలోచన ఉత్కృష్టమైనదని చెప్పకతప్పదు సర్వోదయంలో ప్రఖ్యాతులైనవారు ప్రపంచయుద్ధ పైశాచికమైన అంతర్జాతీయను జాగృతపరచేందుకు నిరసనోద్యమాలను ప్రారంభించవలసి వున్నది భారత విదేశాంగ విధానము అన్ని విధాల సర్వోదయసిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తున్నది

నదీజలాల తగాదా, భారత-చైనా వివాదము, కాశ్మీరు సమస్య మరియు యితరమైన పరిహరించవలసిన సమస్యలు భాషా సంబంధమైన సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని కొన్ని సందర్భాలలో సర్వ సేవాసంఘం తాలూకు సభ్యుల్ని మధ్యవర్తులుగా నియమించుకోవటము బాగుంటుంది "

జాతీయ సాయకత్వానికి ప్రజలను తయారు చేసేందుకు జాతీయమూ, ఆధ్యాత్మికమూ అయిన దృష్టితో సమగ్రమైన పౌత్యప్రణాళిక ప్రాతిపదికగా విద్యాబోధన చేసేంగుకు సర్వోదయ విద్యా కేంద్రము ను స్థాపించాలని ఆయన సూచించారు

సర్వోదయ కార్యకర్తలు చిన్న చిన్న సమష్టి వ్యవసాయ క్షేత్రాలను గ్రామ సహకార సంఘాలను స్థాపించి ప్రభుత్వముయిచ్చే సహాయంతో వాటిని నిర్వహించి సర్వోదయ సిద్ధాంతములను ప్రజలకు బాగా అర్థమయ్యేట్లు చెయాలని ఆయన సూచించారు ఆదర్శప్రాయమైన ఒకసమష్టి క్షేత్రాన్ని పనిచేసి చూపించడమే 20 సూత్రాలు జరుపడం కన్నా ఎక్కువ ఫలితాన్ని యిస్తుందన్నారు

అవినీతి నిరుద్యోగము, కట్నాలు మొదలైన సామాజిక దురాచారాలను నిర్మూలించడానికి సర్వోదయ కార్యకర్తలు పూనికహించి పని చేయాలనికూడా శ్రీ రెడ్డి ఉద్బోధించారు

సర్వోదయ సందేశం అస్పృశ్యతా దేశం నలుమూలల వ్యాపించింది సర్వోదయ సిద్ధాంత శాంతిపుంజం దేశ ప్రజల జీవితాలను తేజోమయంచేసి, వారి మనస్సులు తనవైపుకు మళ్ళించుకోవాలి అస్పృశ్యత సర్వోదయ ఉద్యమం ఫలించినట్లు అని ఇవాళనుంచి ఇక్కడ జరుగుతున్న 4 వ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనకు సందేశం పంపుతూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అన్నారు

విజయవాడలో ఈ సమ్మేళనం ఏర్పాటుకు అనందం వెలిబుచ్చుతూ సమావేశం జయప్రదం కావాలని ఆశించారు

నెహ్రూ తన సందేశంలో శుభాకాంక్షలు అందచేశారు ఆర్థికమంత్రి మొరార్జీ సర్వోదయ సిద్ధాంతాల ప్రాతిపదికగా సంఘం అనుకున్నంతగా అభ్యుదయం చేరలేదు ఈ పాధనలో అనేక చిక్కులుండటమే కారణం సర్వోదయలో కార్యకర్తలు నిరుత్సాహం చెందకుండా తాము వహించిన కార్యభార నిర్వహణలో ముందుకుపోవాలి

సభాధ్యక్షుడు చౌదరి, ఎన్ ఎం గాడిల్, మూడుపాటి హనుమంతరావు భూదీ బోర్డు గ్రామపరిశీలన ప్రెసిడెంటు మున్నగువారు సందేశాలు పంపారు

గత మార్చి 31 వ తేదీన రాష్ట్రంలో 24/953 ఎకరాలు భూదానం లభించింది దీనిలో 96517 80 సెం 20308 కుటుంబాలకు పంచారు అడవి ఇతర భూమి 59097 ఎకరాలు నిరుపయోగంగా ఉంది. మొత్తం 857 గ్రామాలు గ్రామదానంగా వచ్చాయి

4 కోట్లఖర్చుతో హైదరాబాదు విశాఖలలో 4 గ్యాస్‌టర్బైన్లు

మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 25

రాష్ట్రంలో లక్ష కిలోవాట్టుల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే నాలుగు గాస్ టర్బయిన్‌లను స్థాపించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందనీ, రాష్ట్ర నీటిపారుదలశాఖామంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నేడిక్కడ వెల్లడించారు

వీటిలో రెండు గాస్ టర్బైన్‌లు విశాఖపట్టణంలోను, మిగతాది హైదరాబాదులోను నెలకొల్పబడతాయని మంత్రి శెప్పారు శ్రీ సుబ్బారెడ్డి చిత్తూరు నెల్లూరు జిల్లాలలో పర్యటించి ఇక్కడకు విచ్చేశారు

విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 4 కోట్ల ఖర్చులో నాలుగు టర్బయిన్‌లను నెలకొల్పదలచామని, అవసరమయిన విదేశీ ద్రవ్యాన్ని మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని కోరనని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు.

అఖిలభారత ప్రభుత్వ రిజిస్ట్రేషన్లకు 1 ట్రేడ్‌మార్కులు 2 లేబిల్స్ 3 పేర్లు 4 డిజైన్లు 5 పేటెంట్లు 6 కాపీరైట్లు వివరములుఉచితం వివరములుకురిజిష్టర్డు ట్రేడ్ మార్కుస్ ఏజెంటు ఎల్ ఆర్ స్వామి, లేనాంపేట మద్రాసు—18

నోటిఫికేషన్

కాలేజి ఆఫ్ నర్సింగ్ హోమాజి గూడ హైదరాబాద్ నందు పబ్లిక్ హెల్త్ నర్సు ఉద్యోగపు ఒక ఖాళీ భర్తీ చేయుటకు, తేదీ 1962 మే 5 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి

అర్హతలు నర్సింగులో బి ఎస్‌సి (నర్సింగ్) డిగ్రీతో ఒక రిజిస్టర్డు నర్సు మిడ్‌వైఫ్ ఎరుకైన నర్సింగు స్కూలు నందు బోధనానుభవము ఉండిన మంచిది

జీతం స్కేలు రు 180–320లతో మూడేళ్లు కరవుబత్తెము

వయస్సు కనీసము 20 సంవత్సరములు హెచ్చు 30 ,,

(తగినటువంటివారికి సడలింపబడును)

గమనిక ఆంధ్రప్రదేశ్ సర్వీసు అభ్యర్థులుకూడ దరఖాస్తు చేయవచ్చును

పబ్లిక్ హెల్త్ నర్సు ఉద్యోగము శాశ్వతికము కాని పొడిగింపబడవచ్చును నర్సింగువిద్యయందు హైస్కూల విద్యార్హతలు మరియు కళాశాల స్థాయిలో అనుభవము గల వారికి ప్రాధాన్యత చూపబడును

స్పెషలు ఆఫీసరు,
కాలేజి ఆఫ్ నర్సింగ్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

పండిత
ది గోపాలాచార్యులవారి
ఓషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్

శాఖ, నెల్లూరు

పనిపేరు నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ధనదరికొల్వ క్రింద నాన్-డెల్టా పెరువులపనిటి పొలాదుల అభివృద్ధి పథకము సూపరింటెండింగు ఇంజనీరు గారి ఆఫీసులో తే 22–5–62 న, పైపనికి కేటు ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును

టెండరు డాక్యుమెంట్ల రూపపై ఖరీదు	10–20
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది	10–5–62
టెండరు ధరావతు రుసుముగా	11,000

మీర్ ఐషిరుద్దీన్ అహమద్ ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు

వ్యాపారము

పారిశ్రామికాభివృద్ధుల కొరకు సంతృప్తి రాబడివిచ్చే కొంగొత్త మైకా లఘు పరిశ్రమ పరిశ్రమ స్థాపనకు ప్రకటన కర్త సహకరించగలరు వివరాలకు Box No 1120 C/o, Andhra Patrika Madras–1 కు వ్రాయండి

SCI Linc
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు స్టీల్‌క్రిట్ హౌస్ 4వ అంతస్తు డివిషనారోడ్ బాంబే–1
మద్రాసు నాగపట్నం/ట్రైయిస్ట్ కు 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
మద్రాసు నుండి 12 5-62 తేదీనను నాగపట్నం నుండి 13 5-62 తేదీనను పైనౌక ప్రయాణమైపోవును
ఇతరవివరములకు మాతో సంప్రదించండి
ఏజంట్లు:
కే పి వి షేక్‌మహమ్మద్ కాదర్ అండ్ కంపెనీ
41, లింగిశెట్టివీధి, మద్రాసు–1
ఫోన్ 22761 తంతి "SHIPINDIA"
పండగశాల, నాగపట్నం
ఫోన్ నెం: 72 తంతి "SHIPINDIA"

చిట్ టెండరు నోటీసు

హైదరాబాద్ హౌసింగ్ బోర్డు, బషీర్ బాగ్, హైదరాబాద్-1, వారి కార్యాలయం

ఈ క్రింద తెలుపబడిన పనులకు హౌసింగు బోర్డువందు రిజిస్టరు చేసికొనియున్న క్లాస్ I మరియు క్లాస్ II కంట్రాక్టర్లనుండి యీ క్రింది పంతకముదారునిచే సీలుచేసిన టెండర్లు అందుకొనబడును

వరుస నెం	పని పేరు	కంట్రాక్టు క్లాస్	కంట్రాక్టు మనీ విలువ	2½% వంతున డిపాజిటు చేయవలసిన ఎర్నెస్టు పైకము	పనిప్రారంభించిన తర్వాత పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండరు పెట్టతగిన కంట్రాక్టర్ హోదా (తరగతి)	రిమార్కు
1	2	3	4	5	6	7	8	9
			రు	రు		రూ		
1	సైదాబాద్, హైదరాబాద్ (ఎపి) వద్ద తక్కువరాబడి గ్రూపు గృహపథకముక్రింద 21 నెంబర్లు/3 ఆర్ టి ఎల్ కట్టుట — జి I	K–2	2,59,980/–	6,500/–	6 నెలలు	12 24	I	
2	సైదాబాద్, హైదరాబాద్ (ఎపి) వద్ద తక్కువరాబడి గ్రూపు గృహపథకముక్రింద 19 నెంబర్లు/3 ఆర్ టి ఎల్ కట్టుట— జిఆర్ II	K–2	2,35,220/–	5,881/–	–do–	12 24	I	
3	సైదాబాద్, హైదరాబాద్ (ఎపి) వద్ద తక్కువరాబడి గ్రూపు గృహపథకముక్రింద 20 నెంబర్లు/2 ఆర్ టి ఎల్ కట్టుట—జిఆర్ III	K–2	1,89,600/–	4,740/–	–do–	12 24	I	
4	సైదాబాద్, హైదరాబాద్ (ఎపి) వద్ద తక్కువరాబడి గ్రూపు గృహపథకముక్రింద 24 నెంబర్లు/ఎస్ ఆర్ టి ఎల్ కట్టుట—జిఆర్ IV	K–2	1 54,992/–	3,875/–	–do–	12 24	I	
5	సైదాబాద్, హైదరాబాద్ (ఎపి) వద్ద తక్కువరాబడి గ్రూపు గృహపథకముక్రింద 11 నెంబర్లు/ఎస్ ఆర్ టి ఎస్ కట్టుట—జిఆర్ V	K–2	43,615/–	1,091/–	–do–	12 24	II	
6.	బంజర హిల్సు వద్ద మధ్య తరగతి రాబడి గ్రూపు గృహపథకంక్రింద 7 నెంబర్లు బిల్డింగులు (బంగళా టైపు) కట్టుట — జిఆర్ I	K–2	1,60,000/–	4,000/–	9 నెలలు	12 76	I	
7	బంజర హిల్సు వద్ద మధ్య తరగతి రాబడి గ్రూపు గృహపథకంక్రింద 7 నెంబర్లు బిల్డింగులు (బంగళా టైపు) కట్టుట — జిఆర్ II	K–2	1,60,000/–	4,000/–	–do–	12 76	I	
8	యాకూటుపుర వద్ద మురికివాడల నిర్మూలన పథకంక్రింద యిప్పుడు అభివృద్ధి పర్చిన ప్లాట్లలో 48 నెంబర్లు/ఎస్ ఆర్ టి ఎల్ కట్టుట — జిఆర్ I	K–2	1,13,040/–	2 826/–	6 నెలలు	12 24	I	
9	యాకూటుపుర వద్ద మురికివాడల నిర్మూలన పథకంక్రింద యిప్పుడు అభివృద్ధి పర్చిన ప్లాట్లలో 48 నెంబర్లు/ఎస్ ఆర్ టి ఎల్ కట్టుట — జిఆర్ II	K–2	1,13 040/–	2,826/–	–do–	12 24	I	
10	యాకూటుపుర వద్ద మురికివాడల నిర్మూలన పథకంక్రింద యిప్పుడు అభివృద్ధి పర్చిన ప్లాట్లలో 48 నెంబర్లు/ఎస్ ఆర్ టి ఎస్ కట్టుట — జిఆర్ III	K–2	1,13,040/–	2,826/–	–do–	12 24	I	
11	అఫుపుర (సివిల్ వర్క్స్)లో హౌసింగ్ బోర్డు మెటీరియల్స్, మెషినరీకి గిడ్డంగి కట్టుట	K–2	26,416/–	661/–	–do–	7 65	II	

1 పై టెండర్లకు యీక్రింది పంతకముదారునిచే హౌసింగ్ బోర్డు హైదరాబాద్ వారిఆఫీసులో 30–5–1962 తేదీ మ॥ 3 గంటలవరకు అందుకొనబడును. ఆ దినం మ॥ 3–30 గంటలకు క్రింది పంతకందారునిచే టెండర్లు తెరవబడును

2 స్పెసిఫికేషనులు, పరిమాణముల పెడ్యూలు వగైరాలతో కూడిన టెండరు ఫారములు 10–5–1962 తేదీ నుండి 22–5–62 తేదీవరకు ఆఫీసు పనిదినములన్నింటిలో, పనివేళల్లో నిర్ణయింపబడును ఇందుకుగాను పై 7 వ కాలములో తెలుపబడినట్లు టెండరు ఖరీదును దరఖాస్తుతో చెల్లించినవారికి ఫారములు యివ్వబడును ఈ కంట్రాక్టు చాకుమెంట్లను హౌసింగ్ ఇంజనీరు, హైదరాబాద్ హౌసింగ్ బోర్డువారి ఆఫీసులో పైన తెలిపిన కాలంలో చూడవచ్చును

3 18–5–1962 తేదీకి దరిమీదా టెండరు డాకుమెంట్లకై దాఖలయ్యే దరఖాస్తులు అందుకొనబడవు

4 పనిని అప్పగించినది మొదలు 6 వ కాలములో తెలుపబడిన నిర్ణీత కాలవ్యవధిలో పని పూర్తిచేయవలెను

5 తమ తమ ఇన్‌కంటాక్సు చెల్లింపు సర్టిఫికేట్లు దాఖలుచేసిన కంట్రాక్టర్లు మాత్రమే యీ పనులకు టెండర్లు వేయుటకు అర్హులు

6 ఈ పనులన్నియు మద్రాసు డీటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషనుల ప్రకారము జరిపింపబడవలెను

7 సిటీకి దూరపునుండి టెండర్లు పెట్టగోరు కంట్రాక్టర్లు తాము పనికాలములో టెండరు డాకుమెంట్లు పొందగలుగునట్లు చూచుకొనవలెను పోస్టు వగైరాలద్వారా కలిగే ఆలస్యములకు యీ ఆఫీసువారు యెట్టి జవాబుదారీని యెంతమాత్రము వహించరు టెండరు ఫారములకు పంపే దరఖాస్తులో దాని కరీదుకై పంపిన మనియార్డరు ఫారమును జతపర్చి, తగిన స్టాంపుతో అంటించిన పెద్ద కవరుకూడా పెట్టి పంపవలెను

8 కంట్రాక్టులకు అంగీకరించు అధికారము హైదరాబాద్ హౌసింగ్ బోర్డునకు మాత్రమే గలదు దాఖలైన టెండర్లలో, యెట్టి కారణములు తెలుపకనే, అన్ని టెండర్లనుగాని లేక యే టెండర్లనుగాని నిరాకరించు అధికారము హైదరాబాద్ హౌసింగ్ బోర్డువారు రిజర్వు చేసికొనియున్నారు

షరా: హౌసింగు బోర్డునందు రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా లేని పి డబ్ల్యు డి క్లాస్ I కంట్రాక్టర్లు, టెండర్లు పెట్టదలచిన యెడల, వారు తమ పేర్లను హైదరాబాద్ హౌసింగు బోర్డునందు రిజిస్టరు చేసికొనవలసినదిగా కోరుచూ దరఖాస్తుచేసి టెండరు ఫారములకు దరఖాస్తు చేయునప్పుడు యిందుకు సంబంధించిన సూచనలు విధులు పన్నింటిని పూర్తిచేయవలెను

కొప్పల సుబ్బారావు,
హౌసింగ్ ఇంజనీరు.
హైదరాబాద్ హౌసింగ్ బోర్డు

హైదరాబాద్
23–4–62

రాష్ట్రవార్తలు

చర్మ పరిశ్రమ శిక్షణ కేంద్రం

ములుకనూర్‌లో మంత్రి ప్రారంభోత్సవం

ములుకనూర్ ఏప్రిల్ 19 మీమదేవర పల్లి పంచాయితీ సమితి పక్షమున యిక్కడ ఏర్పాటు చేయబడిన చర్మ పరిశ్రమ శిక్షణ కేంద్రమునకు వ్యాయ సమాచార శాఖల మంత్రి శ్రీ పి వి నరసింహారావు గత 13 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు అధికార అధికారులు, కొందరు శాసన సభ్యులు మంత్రి గారిని పూలదండతో గ్రామములోనికి పిలుచుక వచ్చారు

ఈ సందర్భంగా శ్రీ పి వి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సన్మానానికి మంత్రి సమాధానమిస్తూ, కులాల కొరకు సంఘాలుఏర్పడటం శోచనీయమన్నారు ప్రతివ్యక్తిలో అందరికీ అవకాశము కల్గించాలని, చర్మ పరిశ్రమ శిక్షణ కేంద్రములో అన్ని కులాలకు ప్రాధాన్య మివ్వాలని రాజకీయ దృష్టితో ఆలోచించక సామరస్యం సాధించటకు కృషి చేయాలని అన్నారు

కృష్ణాజిల్లా రెడ్ క్రాసు

బందరు, ఏప్రిల్ 16 ఇండియన్ రెడ్ క్రాసు అసోసియేషను కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గ సమావేశం నేటి ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ యస్ ఎ కరీం (జిల్లా అధ్యక్షులు) అధ్యక్షతన బందరులో జరిగింది

ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను ప్రజానీకానికి తెలియజేయుటకు మే నెల 12 వ తేదీకి కార్యక్రమం నిర్ణయించారు అదేరోజున పేద ప్రజలకు అన్నదానము వస్త్రదానము చేయుటకు తీర్మానించారు

బందరు కోట, గింకలదిండి గ్రామాల్లో ఒకచోట ఉచితంగా మందులు యిచ్చేందుకు డిస్పెన్సరీ ప్రారంభించుటకుగాను, 18 వ తేదీ సమావేశంవాటికి యిది ఎక్కడ కావలెనో అచ్చటి పంచాయితీలకు సూచించాల్సిందిగా కార్యవర్గ సభ్యులు కోరబడ్డారు

స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు, మాజీ కార్యదర్శి శ్రీ పట్టూరి సుబ్బారావు గార్లను కార్యవర్గంలోకి చేర్చుకొనుటకు అంగీకరిస్తూ తీర్మానాలు చేశారు

తిరువేంద్రం, ఏప్రిల్ 26 ఏప్రిల్ 1,1962 నుండి ఎన్ జి వో లందరికీ సమానంగా నెలకు రు 7 లను ఇంటి అద్దె భత్యంగా యివ్వాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం పుత్తర్వులు జారీ చేసిందని కేడర్ అధికార ప్రకటన వెల్డడి చేసింది

దక్షిణ రైల్వే

ప్రకటన

దనుష్కోడి మరియు తలైమన్నారు పైయర్సులమధ్య ఫెర్రీ సర్వీసుల మీది పాసింజరు ఛార్జీల మార్పు

1962 మే 1 వ తారీఖు మొదలు దనుష్కోటి మరియు తలైమన్నారు పైయర్సులమధ్య ఫెర్రీ సర్వీసులమీది పాసింజరు ఛార్జీలు యీ దిగువ తెలుపబడిన రీతిగ మార్పు చేయబడును

అప్పర్ క్లాస్–పాసింజరు ఒకరికి రు 18
లోయర్ క్లాస్–పాసింజరు ఒకరికి రు 5

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ప్రకటన

హైదరాబాదు ముషీరాబాద్ రోడ్డులోని గ్రామ పరిశ్రమల శిక్షణా కేంద్రములో దిగువ వృత్తి పనులలో శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి

శిక్షణ సౌకర్యము గల వృత్తులు

1 నేత–నూలు, ఉన్ని పని 2 అద్దకము (రంగులు వేయుట) 3 అల్లిక (నిట్టింగు) 4 రంగుదారాల కట్టు 5 లక్క సామాను బొమ్మల తయారీ 6 చెక్కపుపని 7 చేతితో కాగితములు తయారుచేయుట 8 సూదిపనియుట 9 తోలు పదును 10 తోలు వస్తువుల తయారి

ఇందు 1962 జూలై 1 వ తేదీ నుంచి 1963 ఏప్రియల్ నెలాఖరు వరకు, శిక్షణ పొందవలయును

దరఖాస్తులు 1962 మే 15 వ తేదీలోగా గాని, ఆ తేదీన గాని, గ్రామ పరిశ్రమల శిక్షణాకేంద్రం సూపరింటెండెంటుగారికి చేరవలయును జాబితాలో వయస్సు, అర్హతలు, అనుభవము, ఇతర వివరములు పూర్తిగా పేర్కొనవలయును ఏ పరిశ్రమలో శిక్షణ కావలయునో, స్పష్టముగా పేర్కొనవలెను వృత్తిపని వారి కుటుంబమునకు చెందియుండి, ప్రభుత్వము గుర్తించిన ఏ పాఠశాలలో పై 5 వ తరగతి చదివినవారికి గ్రామప్రాంతాలకు చెందినవారికి ప్రాధాన్యత యివ్వబడును జిల్లానుండి వచ్చు అభ్యర్థులకు శిక్షణ కేంద్రమునకు అనుబంధితమైన వసతి గృహములో, ఉచిత వసతి సౌకర్యము కలిగించబడును

అభ్యర్థులు 23–5–1962 వ తేదీన హైద్రాబాదు, ముషీరాబాదు రోడ్డులోని గ్రామ పరిశ్రమల కేంద్రమునకు యింటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపై రావలయును అర్హులైన అభ్యర్థులకు పెలకు రూ 25/– చొప్పున స్టైపండు యివ్వబడును

పరిశ్రమల వాణిజ్యశాఖ డైరెక్టరు

పంచాయతీలు

మద్రాసు ఏప్రిల్ 21 : 1961—62 సంవత్సరం వన్నులను ఈ క్రింది గ్రామాల పంచాయితీలు మాటికి మూరుపాళ్లు వసూలు చేసినట్లు, తెలియవచ్చినది

పశ్చిమగోదావరి జిల్లా : గోరంట్ల, భట్నూరు, గుజ్జర్లపూడి గోళ్ల పాడు కట్టమూరు అబ్బూరు ఆకివీడు పంచాయితీసమితి ఏరియా ; కోళవెర్రు సిద్ధాపురం, దురుగడపు అయితీమవరం చెరుకుమిల్లి ఏలూరుపాడు కలవపూడి పాతళ్లమెర్క కాళ్లకూరు దొడ్డనపూడి కాళ్ల జక్కంచర్ల కోపల్లె వేంపాడు పెదమెరం, చినపుల్లేరు పెదపుల్లేరు, వాండ్రం చెర్కువాడ అర్తమూరు, అజ్జమూరు, క్రొవ్విడి కృష్ణాజిల్లా గూడూరు పంచాయితీ సమితి ఏరియా గూడూరు చిట్టిగూడూరు పోలవరం ఆకుమర్రు రామరాజుపాలెం రాయవరం కంచాకోడూరు తరకటూరు జక్కంచర్ల వేళ్లగరువు గండ్రం ఉలవలపూడి బొర్రపోతుపాలెం, బుద్దాలపాలెం, గుండుపాలెం, నుల్లనగరం గొల్లపాలెం హరిపేవల్లి కప్పలదొడ్డి పొట్టపాలెం మేకారాపిపాలెం వారికేరపాలెం కంకటా బదుగుళ్లవల్లి కర్రగోరం, రామరాజ వర్తుళ్లవల్లి మాజేరిపేట తాలూకా, ఈదర రమణక్కపేట విజయనగరం తాలూకాలో జమ్ము కాళహస్తి పంచాయితీసమితి క్రింది పెద్దకన్నలి ఏర్పేడు, చిన్నకంగమాల

వరంగల్ మున్సిపల్ బడ్జెటు

వరంగల్ ఏప్రిల్ 11 : వరంగల్ పురపాలక సంఘం బడ్జెట్టులో రు 93 705 లోటు కనుపిస్తున్నది ఈ లోటును వృత్తి పన్ను ద్వారానూ లైటింగ్ ఛార్జీలు పేటి పన్ను వాహనాల పన్నుల హెచ్చింపుద్వారా తీర్చుకోవడానికి నిర్ణయించబడినది

అర్థసంవత్సరపు ఆదాయాన్ని మాత్రమే లెక్కకు తీసుకొని పన్నును పురపాలక సంఘం నిర్ణయించింది ఆర్థిక ఉపసంఘం టాక్సు ఉపసంఘం సంయుక్తంగా సిఫార్సు చేసిన పన్నును వర్తనభ్య సమావేశంలో సగానికి సగం తగ్గించివేశారు

(స్వ వి)

కత్తి నిరోధకచట్ట సవరణ మహాసభ

గుంటూరు, ఏప్రిల్ 21 పట్టణము లోని చిల్లర వర్తకులందరు ఆంధ్రప్రదేశ్ ఆహారపదార్థాల కత్తి నిరోధక చట్టం సవరణ మహాసభను జరుపుకొనుటకుగాను గత సాయంత్రం సమావేశమై 15 నుండి సభ్యులతో ఒక ఆహ్వాన సంఘమును ఏర్పాటుచేశారు

మహాసభను జూన్ 2, 3 తేదీలలో జరుపుటకు నిశ్చయించారు (స్వ వి)

గుజరాత్ గవర్నరు

హైదరాబాద్ ఏప్రిల్ 19 : గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీ నవాజ్ జంగ్ బహదూర్ నేడు ఇక్కడి బాలికల పబ్లిక్‌స్కూలు సందర్శించారు గవర్నరు వెంట కేంద్ర లలితకళా అకాడమీ సభ్యులు కూడా ఉన్నారు

బాలికలకు సాంకేతిక విద్య నేర్పుటకు దేశములో ప్రప్రథమముగా ఏర్పడిన పబ్లిక్ స్కూలు ఇదే బోధనవిధానమే గాక 25 శాతంకు విద్యార్థినీ వేతనాలను కూడా ఇస్తారు

శ్రీ మాగంటి అంకినీడు
కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నిక అయినారు

తెలినా జవుళి గుమాస్తాల సంఘం

తెనాలి, ఏప్రిల్ 22 తెనాలి జవుళి అంగళ్ళ గుమాస్తాల యూనియన్ 5 సమావేశము శ్రీ కొత్తపల్లి రంగారావు అధ్యక్షతన యిటీవల జరిగింది వ్యాపార రంగంలోని ఉద్యోగులకు కనీస వేతనాల చట్టాన్ని సమర్థవంతంగా అమలుపరచవలసినదిగా సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది

శ్రీయుతులు ఎం కృష్ణమూర్తి (అధ్యక్షుడు), డి మల్లికార్జునరావు(ఉపాధ్యక్షుడు) కె కే విశ్వనాథం (కార్యదర్శి), టి వెంకటసుబ్బారావు (సహ కా) కె కాంతి ప్రసాదరావు (కోశాధికారి), మరో 6 మంది సభ్యులతో 1962 సంవత్సరానికి నూతన కార్యవర్గము ఎన్నుకోబడినది

బస్సు బోల్తా

తిరువేంద్రం, ఏప్రిల్ 26 నిన్న తిరువెల్ల సమీపంలోని చాతంకరాలో ఒక ప్రయివేటు ప్రయాణికులబస్సు బోల్తాపడగా 34 మందికి గాయాలు తగిలాయని తేడిదటికి చేరినవార్త వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నది బస్సు 12 అడుగుల లోతు పాలాల్లోకి దొర్లిపోవటంవల్ల ఈ ప్రమాదం సంభవించింది

హైదరాబాద్, ఏప్రిల్ 26 : 'గాంధీ స్మారకనిధి' ఆధ్వర్యంలో 'ప్రచారక్' లంతా సమావేశమై, శ్రీ ఆత్మకూరు గోవిందాచార్యుల అధ్యక్షతన, తెలుగులో గాంధీ స్మారక పత్యాగ్రహి అనే జర్నలు నొకదానిని ప్రారంభించాలను కున్నారు

ఈ సమావేశం శ్రీయుతులు ఎన్ బాలసుందరం, శ్రీరంగం సుబ్బారావు, పి సుబ్బారావు మున్నగు వారు ప్రసంగించారు



బెల్గాం జట్టుకు ఆగాఖాన్ కప్: బొంబాయిపై విజయం

బొంబాయి, ఏప్రిల్ 25 :

భారతదేశంలోని పెద్ద హాకీ టోర్నమెంటులలో ఒకటైన ఆగాఖాన్ హాకీ టోర్నమెంటులో, నేడు, ఫైనలులో బెల్గామ్ జట్టు మరాఠా లైట్ ఇన్‌ఫాన్‌ట్రీ, బొంబాయి జట్టు తాతాస్పోర్ట్స్ క్లబ్‌ను ఒకే ఒక గోలుతో ఓడించి ట్రోఫీని సాధించింది

పోటీ రెండవభాగంలో పెనాల్టీ కార్నర్‌ను ఒలింపిక్ అటగాడు శ్రీ కాంతారామ్ గోలుగా మార్చగలిగారు

గెలుపొందిన జట్టులో క్రింది ఆటగాళ్లు కలరు

బుద్ధిసింగ్, శాంతారామ్, దేశముఖ్, పాటిల్, మిస్త్రీ, ఘోర్పాడే, జాదవ్, గయాక్వాడ్, బి పటేల్, అక్కల్‌కోట్

విజయవాడకు ఛాంపియన్‌షిప్

రాష్ట్రబాడ్మింటన్ పోటీలలో

గుడివాడ, ఏప్రిల్ 25 గుడివాడ క్లబ్ అధ్వర్యమున జరుగుచున్న ఆంధ్ర స్టేట్ బాల్ బాడ్ మింటన్ టోర్నమెంటు 22 తో ముగిసాయి విజయవాడ పోలీస్ క్లబ్ విన్నర్సుగా, యం. యు సి క్లబ్, తెనాలివారు రన్నర్సుగా వచ్చారు

ఈసందర్భంలో జరిగిన సభకు స్థానిక ఆర్ డి వోను, క్లబ్ అధ్యక్షులు అయిన శ్రీ జి కుమారస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు శ్రీ వి వెంకటరావు గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు తెనాలి ఆటగాండ్లలోని శ్రీ వి ఆర్ కె మూర్తి శ్రీ అహంతుల్లా ఖాన్‌కు శ్రీయుతులు వి పి యస్ పైనులు, తాడంకి వెంకట పురుషోత్తమరావు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు

బాడ్మింటన్‌లో పోటరస్ ఆటగాండ్రకు శ్రీయుతులు పి జాగేశ్వరరావు యస్ వరసింహారావు, యస్ వి రాఘవరావు, వై శీతారామయ్య గార్లతో శ్రీ జి అప్పారావు పక్షికులకు ఎరుక పరిచినమీదట కార్యదర్శి శ్రీ ఎ రామమోహనరావు వారిని చందన తాంబూలములతో సూతన శాలువలతో సన్మానించారు

శ్రీ పి వి రంగస్వామి మేనేజింగు కమిటీ తరపున సభులకు నివేదికను సమర్పించారు శ్రీ జి వి నరసింహారావు అంత్యాభివందనములతో సభ ముగిసింది

శ్రీ ఎస్ వాతరాజు తూర్నమెంటులో రిఫరీగా పనిచేశారు

క్రొత్త కార్యవర్గం ఎన్నిక

ఆంధ్ర బాల్ బాడ్మింటన్ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ వి కాలకృష్ణ అధ్యక్షతన గుడివాడ క్లబ్‌లో జరిగింది శ్రీ ముప్పన రామారావు అధ్యక్షులుగను శ్రీ ప్రసంగి జాగేశ్వరరావు పి బాలకృష్ణ శ్రీ చంద్రమౌళి సత్యనారాయణ, యస్ రామచంద్రరాజు శ్రీ పి టి నారాయణచారి ఉపాధ్యక్షులుగా శ్రీ అడుసుమిల్లి రామమోహనరావు కార్యదర్శిగా శ్రీ కర్రెడ్డి విశ్వనాథశర్మ శ్రీ టి అవధాని సహాయ కార్యదర్శులుగా ఎన్నికైనారు ప్రతి జిల్లా బాడ్మింటన్ సంఘ కార్యదర్శి దీనిలో సభ్యులుగా వుంటారు

(స్వ వి)

థాయిలెండ్‌పై ఇండోనీ-యా గెలుపు

కౌలాలంపూర్, మలయా ఏప్రిల్ 25 థామస్‌కప్ ఛాంపియనులైన ఇండోనీషియా నేడు ఆసియా బాడ్మింటన్ ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్ పోటీల ఫైనల్సులో 8 2 మ్యాచీలతో ఓడించి వేసింది

చివరి గేమువరకు విజయం ఎవరికి దక్కగలదో తేలకుండా రసవత్తరంగా పోటీజరిగింది.

క్రిందటి థామస్‌కప్ పోటీలలో థాయ్‌లెండ్ ద్వితీయ స్థానం వహించింది

తరంగాలు

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1 50; సా: 7
ఆంగ్లంలో వార్తలు: ఉ: 8 మ: 1-30; సా: 6; రా: 9]

శనివారం ఏప్రిల్ 28

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాత్ 6–35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6–55 కార్యక్రమ వివరణ 7–15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7 30 విజయవాడనుండి 8–15 హిందీ 8 30 బృందగానం 8 45 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం 1 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1–30 లలిత సంగీత రేడియో సప్తాహం లలిత 2 (బి) నాటి 2–10 ఉ వా 2–20 (బి) నాటి 2–30 జానపదగీతం సూచన, 3 45 బాలానందం పిల్లల కార్యక్రమం 4–15 ప్రసార సమాప్తి,

సా॥ 6 సాయంత్ర ప్రకటనలు 6–05 ప్రాం వా 6–15 కన్నడ శ్రోతలకు 7 15 ఉర్దూలో కార్యక్రమం 7–30 ప్రసంగము (విజయవాడనుండి రిలే) 7 40 బిరాపాకీ ప్రతిభా పింగళుల జానపద అధ్యయన (హిందీ) ప్రసంగం 7–50 వినాయక సంగీతం 7–55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 శాస్త్రీ అభివృద్ధిపై చర్చ 8–15 వాద్య సంగీతం 8 30 రేడియోవారి వార్తలు 8 40 వినాయక సంగీతం 8–45 క్రీడాభిరుచి వార్తలు వార్తాసమీక్ష 9 15 ఉ వా 9–30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11 ప్రసార సమాప్తి

హైదరాబాద్ (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6–30 (ఎ) నాటి 7 45 ప్రసార సమాప్తి

(42 02 మీటర్లు)

8 (ఎ) నాటి 8–42 ప్రసారసమాప్తి

మ॥ 12 30 (ఎ) నాటి 2 కర్ణాటక సంగీతం 2–30 వాతావరణ సూచన 6 30 (ఎ) నాటి 4 15 ప్రసార సమాప్తి

(60 12 మీటర్లు)

సా॥ 6 (ఎ) నాటి 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7–15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 (ఎ) నాటి 7 40 హిందీకి సుగం సంగీత్ 8 (ఇ) నాటి 9–15 చెదిరిన కళ జాతీయ ఆర్ థరద్వాజ 9–30 (ఎ) నాటి 11 ప్రసార సమాప్తి

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6–30 శుభోదయం, 6 35 భక్తి రంజని : హిందీధ్వజన్, ఓలేటి వెంకటేశ్వర్లు 6–55 ప్రసార విశేషాలు, 7–15 సంగీత శిక్షణ, 7–30 పట్నాల సత్యారావు : క్లారినెట్, 8–15 హిందీ వా 8–30 ప్రసార సమాప్తి

మ॥ 12 30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1 00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, 1–30 పట్నాల సత్యారావు : క్లారినెట్, 2 00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము 3 00 వాతావరణ సూచన

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాం వా 6–15 గ్రామస్థుల కార్యక్రమము, 7–15 గ్రామస్థుల కార్యక్రమము, 7–30 టెలివిజన్ : డా॥ పి ఎస్ శర్మ హిందీ ప్రసంగమునకు తెలుగు, 7 40 వినాయక సంగీతం, 7 45 యక్షగాన (హిందీ పాటిక) 8 00 అభివృద్ధి కార్యక్రమము చర్చ, 8–15 ఫిల్మ్ సంగీతము, 8–30 (ఢిల్లీనుండి రిలే) 8–40 వినాయక సంగీతం 8 45 హైదరాబాద్ నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11 00 ప్రసారసమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6–45 సుంకళ్ళగానం 6 50 తుదిప్పాడల్‌గళ్ 7–00 వాద్యగోష్ఠి 7–10 నేటి కార్యక్రమ వివరణ 7–15 ఉ వా 7 30 ఎ కె పి నటరాజన్ : క్లారినెట్ 7 45 రేడియో యెయిదులర్ 8–00 మధురగీతం 8 15. ప్రసార సమాప్తి

మ॥ 1 00 కదంబం 1–30 గానసుంజరి 1 40 హిందీ వా 1 50 గీతసుంజరి 2–00 ఉ వా 2–10 వయొలిన్ యుగళం 2–30 ఎస్ వి రామకృష్ణన్ 3–00 వాతావరణసూచన

సా॥ 5–30 చిదంబరం ఎస్ రాజారామన్ 6 05 ప్రాంతీయ యెయిదిగళ్ 6 15 గ్రామస్థులకు (తిరుచ్చినుండిరిలే) 7–15 ఉ వా 7 30 ఎస్ లలిత 8 00 ఎస్ పీత వీణ 8–30 (ఢిల్లీనుండిరిలే) 8 40 వాద్యసంగీతం 8–45

ఉత్తర రొడీషియా దారుణ పరిస్థితి

సమాఖ్య రద్దుకు భారత్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి ఏప్రిల్, 26 ఉత్తర రొడీషియాలో పరిస్థితులు దారుణంగా వున్నవని, ఇక సమాఖ్యను రద్దుచేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకోబడ కలవని తా మాశిస్తున్నామని భారత్ప్రతినిధి శ్రీ సర్దార్ సింగ్ నిన్న వలస నిర్మూలన సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

ఉత్తర రొడేషియా, దక్షిణ రొడీషియా, న్యాసాలాండ్‌లలోని ఆఫ్రికన్ ప్రజానీకం సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకులని కనుగొనవచ్చాని దీర్ఘదర్యాప్తు అవసరం లేదనికూడా ఆయన చెప్పారు

ప్రధాని హరోల్డ్ మాక్మిలన్ ఆయనకు యుద్ధానికి పెడ్ ఫెడరల్ పార్టీ మధ్య ఆఫ్రికాలో పుట్టించిందల్లా లక్షలాది ఆఫ్రికనులను కొద్దిమంది శ్వేతజాతీయులం దోచుకోడమేనని అన్నారు. శ్వేతజాతీయుల విధానాలు కాగల ప్రపంచానికి ఆమోదకరం కాదంటూ బ్రిటన్ తీసుకొన్న చర్యలు అవసరాలను తీర్చివికాదన్నారు

ఉత్తర రొడీషియాలో వోటర్ల నిర్ణయ పద్ధతి చాలా అసమంజసమని హూడా శ్రీ సింగ్ విమర్శించారు బలహ ప్రాంత ప్రజలకు వయోజన వోటింగ్ హక్కు యివ్వడం అవసరమన్నారు

దక్షిణరొడీషియా పరిస్థితిపై సమితి చర్చ

ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 26 — జాన్ 6వ తారిఖు ప్రారంభంకానున్న చరర్చప్రతినిధిసభ సమావేశంలో దక్షిణ రొడీషియాపై చర్చ మళ్ళీ హాగోట్టు కొన్ని ఆసియా ఆఫ్రికా, రాజ్యాల వోటింగ్ హక్కు ప్రయత్నానికి బలం చేకూరుతున్నదని తెలిసింది దీనిని తర్వనీయాంశంగా పరిగణించాలా వద్దా అన్న విషయమై ఆఫ్రికా రాజ్యాల ఉపసంఘం శీఘ్ర మధ్యాహ్నానికి నిర్ణయిస్తుంది ఈ ఉపసంఘం లండన్ వల్ల గర్హించి వచ్చింది

ఉత్తర రొడీషియాకు డిసెంబరు 31 లోగా స్వాతంత్ర్యం ప్రసాదించవలసిందిగా వలసవ దనిర్మూలన ప్రత్యేకసంఘం సర్వప్రతినిధి సభకు సిఫార్సు చేయాలని పోనియట్ యూనియన్ నేడు సూచించింది. ఆ విధంగా తీర్మానం రూపొందించింది ప్రజాస్వామిక సంస్కరణలను ప్రారంభించాలని, జాతి విచక్షణ శాసనాలు రద్దుచేయాలని ఈ తీర్మానం బ్రిటన్‌ను ఆదేశిస్తున్నది.

విదేశీ సైన్యాలుగనుక ఉత్తర రొడీషియాలో ప్రవేశిస్తే బ్రిటన్ తన బాధ్యతలను రక్షించుకోగలదన్న హామీని బ్రిటన్‌నుంచి తాము కోరదలచామని ఉత్తర రొడీషియా ఆఫ్రికన్ జాతీయ కూటమి నేడు లండన్‌లో విలేఖరులతో అన్నారు విదేశీ సైన్యాలనగా అర్థం దక్షిణాఫ్రికాలోని బోయర్ సంతతి వారనికూడా చెప్పవచ్చని, వీరి సంఖ్య అదటే సైన్యంలో 80 శాతమని చెప్పారు



తెనాలిలో శ్రీరామనవమినాడు పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య శ్రీ వెంకటేశ్వర పటువర్ధనకు ప్రారంభోత్సవం చేశారు మంత్రికి కుడి ఎడమల నిలబడినవారిలో ఆహ్వాన సంఘాధ్యక్షులు మొవ్వా ఉమామహేశ్వరరావు ఘంటా రామకృష్ణయ్య శాసనసభ్యులు శ్రీ లంకరెడ్డి లక్ష్మారెడ్డి మొదలగువారున్నారు

ఆఫ్రేపియా మహాసభ

తిరిగిజరగాలని జకార్తావాదం

జకార్తా ఏప్రిల్ 26 ప్రపంచ శాంతి సౌభాగ్య మైత్రీవృద్ధికి రెండవ ఆసియా, ఆఫ్రికారాజ్య మహాసభ జరుగదగునని ఇండోనేషియా శాంతి స్వస్తుల్టు విదేశాంగమంత్రి డాక్టరు సుబంద్రియో నిన్న విలేకరులతో అన్నారు

బాండుంగ్‌లో జరిగిన ప్రథమ మహాసభ వార్షికోత్సవంగా ఆయన ప్రసంగిస్తూ ద్వితీయ మహాసభ లక్ష్యం ఏకేశం పైనా, ఏ రాజ్యవర్గంపైనా దెబ్బతీయడం కాదని, బలప్రయోగపు సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడమేనని ఆయన వివరించారు

ఆల్జీర్స్‌లో ఘోర హింస

14 మంది మరణం

ఆల్జీర్స్, ఏప్రిల్ 26 ఆల్జీర్స్‌లో నిన్నటి జరిగిన ఘోర దౌర్జన్యకాండలో కనీసం 14 మంది మరణించారు వారిలో 10 మందిముస్లిములు యూరోపియన్ ఆతివాదుల ప్రధాని పార్టీకి చెందిన ఒకరు సహా ఇద్దరు పోలీసులు తీవ్రతరంచేశారు

ఓరాన్, ఆల్జీర్స్ రెండింటిలోను పమ్మె జరుగుతున్నది ఓరాన్‌లో పారిశ్రామిక పేటలలో దాదాపు 8000 మంది కార్మికులు పమ్మెచేస్తున్నారు ఆల్జీర్స్‌లోనూ, 24 గంటల పమ్మె మూలంగా పనులన్నీ నిలిచిపోయినవి

4 గురు పాకిస్తానీ స్త్రీల అక్రమ ప్రవేశం

జామీనుపై విడుదల

పిల్చారి ఏప్రిల్ 25 ఇటీవల న్యాయసమ్మతమైన ప్రయాణానుమతి పత్రాలులేకుండా భారత సరిహద్దులోకి ప్రవేశించిన నలుగురు పాకిస్తానీ స్త్రీలు నేడు జామీనుపై విడుదలచేయబడ్డారు

ఇదివరలో ఈ స్త్రీలు తమ పిల్లలతో సహా అక్రమంగా కరీంగంజ్ లోకి ప్రవేశించినందుకు నిర్బంధింపబడి పాకిస్తానుకు పంపివేయబడ్డారు వారు మరల ఇతరమార్గాలనుండి భారతను ప్రవేశించారని పోలీసులు తెల్పారు

'శివాడి' అగ్నిబాధితులకు సహాయం

పథాని నిధినుండి రుపీలు మంజూరు

చిత్తూరు ఏప్రిల్ 25 తెండు వారాల క్రితం పలమనేరి తాలూకాలోని శివాడి అను గ్రామం పూర్తిగా (104 ఇండ్లు) పరుగుర మంటి అయినందున ఆ గ్రామప్రజల పోషణార్థం ప్రధాని నెహ్రూ తమ నిధినుంచి రు 5 వేలు మంజూరుచేసి చెక్కును చిత్తూరుజిల్లా కలెక్టరుకు పంపినట్లు తెలిసినది కలెక్టరుగారు తహసీల్దారుగారికి రూపాయలు పంపి, గ్రామస్థులకు పంపకం చేయమన్నారనినన్నరూపాధిగా తెలిసినది

ఈ అగ్ని ప్రమాదంలో సుమారు లక్షరూపాయలు విలువగల వస్తువులు పోగొట్టుకొని శివాడి ప్రజలంతా నిరాశ్రయులైనారు ఈ విషయాన్ని ఆ ప్రాంతపు కాంగ్రెసువారు శ్రీ అనంతశయనంఅయ్యంగారికి నివేదించుకుంటూ ప్రధానిగారి నిధినుంచి కొంత సహాయం యిప్పించవలసినదిగా కోరగా, శ్రీ అయ్యంగార్ ఈ దుస్సంఘటనను గూర్చి ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లున్నా అందుమీద ప్రధాని తమ నిధినుండి పైమొత్తాన్ని మంజూరు చేసినట్లున్నూ తెలుస్తోంది (స్వ వి)

పాఠశాలల వార్షికోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 25 లాలాగూడా రైల్వే కాలనీ ఉన్నత సెకండరీ పాఠశాల, మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవాలు ఇటీవల జరిగాయి ఈ రెండు సభలకు శ్రీ ఆర్ హైదరి అధ్యక్షత వహించారు రైల్వేపాఠశాలల అధ్యక్షులు శ్రీ ఆర్ పి సింగ్ స్వాగతం పలికారు. విశిష్ట ప్రదర్శనశాల జరిగాయి.

శ్రీమతి హైదరి బహుమతులు పంచారు

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు హేమో-డ్రాక్షో మాల్ట్!

హేమో డ్రాక్ మాల్ట్ జీర్ణశక్తిని హెచ్చించి ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును

హేమో డ్రాక్ మాల్ట్‌లో శక్తి నిచ్చే ఖనిజ లవణములు కలవు అవి రక్తవర్ధకమైనవి కనుక పరమల ఎటుత్వమును యిస్తాయి వాల కాలమూ వాడదగుతున్న హేమో డ్రాక్ మాల్ట్ మిమ్మల్ని శక్తిమంతులుగా ఉంచేలా ఉంచుటలో సహకరిస్తుంది.

రాష్ట్రాలకు ప్రణాళికా సంఘాల ఏర్పాటు

రాజ్యసభలో నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 రాష్ట్ర ప్రణాళికా మండలులను ఏర్పరచడంవల్ల రాష్ట్రాసాయిలో ప్రణాళికలను మరింత సమర్థతతో రచించడానికి, వివిధశాఖల స్థానిక సంస్థలమధ్య సహకారం పెంపొందించడానికి వీలు కలుగుతుందని ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రాజ్యసభలో శ్రీ యస్ పి జైన్‌కు తెలియజేశారు

ఇలా ఏర్పరచే విషయమై ప్రణాళికాసంఘం చేసివున్న ప్రతిపాదనలను రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇంకా పరిశీలిస్తున్నారని, ప్రతి రాష్ట్రంలోను ముఖ్యమంత్రియే ఆ మండలికి అధ్యక్షులుగా ఉంటారని వివరించారు. మండలిలో అధికారులు, అనధికారులుకూడా ఉండగలరని, వీటివల్ల రాష్ట్రాలకు సంబంధించినంతవరకు ప్రణాళికాసంఘం పనిభారం తగ్గుతుందని చెప్పారు.

సరిహద్దుగ్రామంపై పాకిస్తానీల దాడి: 15 వేలధనం దోపిడి

చండీగఢ్ ఏప్రిల్ 26:

ఏ ఎల్ 3 4 రాత్రి 8 మంది పాకిస్థానీలు భారత సరిహద్దులో ప్రవేశించి ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హిరన్‌వాలి గ్రామంపై దాడి సల్పారు

వారు తుపాకీ పిస్తోళ్ళు కత్తులు మొదలైన ఆయుధాలతో వచ్చి ఆరు ఇళ్ళపై దాడి చేశారు రు 15 000 విలువగల ఆస్తిని దోచుకుని పారిపోయారు

ఈ వివరాలను నేడు రాష్ట్ర విధాన్ సభలో పంజాబ్ ఆంతరంగిక మంత్రి శ్రీ మోహన్‌లాల్ వెల్లడిచేశారు

వారు దొంగ వస్తువుల వ్యాపారులై వుంటారని వారికి అరెస్టు కావింపబడ్డ నలుగురు భారత దుస్తులతో సంబంధమున్నదని వారు తెల్పారు

ఉత్తర మదరాస్‌కు స్త్రీల కళాశాల; పాలిటెక్నిక్

శాసనమండలిలో అభ్యర్థన సెకండరీవిద్య కాలపరిమితి తగ్గింపుపై విమర్శ

మదరాస్ ఏప్రిల్ 26 సెకండరీ విద్యా శిక్షణకాల పరిమితిని 11 సంవత్సరాలనుంచి 10 సంవత్సరాలకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించ దలచటం చాలా 'అనుచితమైన చర్య' అనీ, అది 'జాతీయ విపత్తు కాగలదనీ' దారితీయవచ్చునని, మద్రాసు శాసనమండలిలో ఉపాధ్యాయుల నియోజకవర్గానికి చెందిన సభ్యుడొకరు నేడు హెచ్చరించారు

మదరాస్ సరకారానికి పీడు పట్టయి చేసేవిషయంలో భాగ్యతను యాచరూ ప్రభుత్వమే స్వీకరించాలని గవర్నర్ ప్రసంగాలపై జరిగిన చర్చలో మాట్లాడుతూ యింకోసభ్యుడు సూచించారు

శ్రీ యస్ జి రామచంద్రన్ మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగాన్ని డి యస్ కె బసీమ్ రెండవ సవరణ, వ్యక్తిగతంగా గవర్నర్ పట్ల అమర్యాద చూపటమేనా కాదనీ, ఉత్తరాదివ్యక్తి రాష్ట్రగవర్నరుగా ఉండరాదని తమ పార్టీ భావించిందనీ విలేకరులతో అన్నారు

జి కె ఐ యస్ విద్యార్థులకు అధునిక వైద్యవిధానంలో డిప్లొమాలు యివ్వాలని డాక్టరు టి వి శివానందం కోరారు

నగర నీటిసరఫరాను వృద్ధిపరచటానికి రైల్వే లైన్ క్రాసింగుల్లో ఓవరీ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వం కల్పించిన పొగడ సంపత్తిని కార్పొరేషన్ ఉపయోగించుకోలేక పోయిందని శ్రీ వి రామచంద్రన్ తెలియజేశారు

శ్రీమతి పరస్వతి పాండురంగం మాట్లాడుతూ మదరాస్ నగరంలో పిల్లలకు ప్రత్యేకంగా ఒక ఆస్పత్రి ఉండాలని ఉత్తర మదరాస్‌లో స్త్రీలకు ఒక కళాశాల, ఒక పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రము ఏర్పడాలనీ కోరారు

12 గురు కమ్యూనిస్టు ఖైదీల విడుదల

మదరాస్, ఏప్రిల్ 26 మదురై కోయంబతూర్ సెంట్రల్ జైళ్ళలో శిక్షనుభవిస్తున్న 12 మంది కమ్యూనిస్టు ఖైదీలను యీరోజు తాత్కాలిక విడుదల చేశారు

హత్యలు, దొంగతనాలు, తదితర దౌర్జన్య చర్యలు జరిపారనే నేరాలపై వీరికి శిక్షలు పడ్డాయి

శాసనసభా కాంగ్రెస్ పార్టీ సచేతకులు

మదరాస్ ఏప్రిల్ 26 శాసనసభా కాంగ్రెస్ పార్టీ యీ సాయంత్రం సమావేశమై మదరాస్ శాసనసభలో శ్రీ పి రామచంద్రన్‌ను, శాసనమండలిలో శ్రీ కె రాజారామ్‌ను పార్టీ సచేతకులుగా నియమించింది

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ అధ్యక్షత వహించారు

పట్నాయక్‌కు శస్త్రచికిత్స

మదరాస్, ఏప్రిల్ 26 ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ మేడ యిక్కడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చిన్న శస్త్రచికిత్స ఒకటి చేయించుకుంటారు

కొడైకెనాల్‌లో సైనిక పాఠశాల

మదురై, ఏప్రిల్ 26 మదరాస్ రాష్ట్రంలో తొలిసైనిక పాఠశాలను త్వరలో జైళ్ళలో కొడైకెనాల్‌లో నెలకొల్పుతారు

ఆరంభంలో యీ పాఠశాలలో రెండు మూడువందల నుంచి విద్యార్థులను చేర్చుకుంటారు ఉత్తరోత్తరా యీ సంఖ్యను 525కు పెంచుతారు

బోధన ఇంగ్లీషులో జరగనుంది హిందీని నిర్బంధంగా బోధిస్తారు

శాశ్వత శాఖగా పబ్లిక్ వర్క్సుమార్పు

'ప్రాజెక్టుల శాఖ'గా పేరు మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 25: 1-8-1959 నుంచి పబ్లిక్ వర్క్సు (జాగ్రఫీ పట్టణగర్) శాఖను ఒక శాశ్వతమైన శాఖగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది పబ్లిక్ వర్క్సు శాఖ మరికొంతకాలంవరకు పనిచేస్తుంది గనక ఒకశాశ్వత శాఖగానే దానిని రూపొందించడం సముచితమని ప్రభుత్వం భావించింది కాబట్టి దాని పేరునుకూడా 'ప్రాజెక్టులశాఖ' అని మారుస్తారు శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులకూడా ఈశాఖ క్రిందకే వస్తాయి

విపంత్రాగిన తల్లిబిడ్డలు

ఇదరు మృతి ముగ్గురికి ప్రమాదస్థితి

(స్వ ప్రత్యేక విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 25 ఇక్కడికి 15 మైళ్ళలోని సోమశిలాపల్లి పంచాయతీబోర్డు అధ్యక్షుని భార్య పద్మావతమ్మ, ఆమె కుమార్తె, కుమారుడు కొడుకులు వారి గార్డెన్‌లో ఏడో విమానాంతిడి గారు పద్మావతమ్మ గ్రామంలోనే చనిపోయింది పిల్లలను నెల్లూరు గవర్నమెంటు ఆస్పత్రికి చేర్చారు ఆస్పత్రిలో రమేష్ బాబు అనేపిల్లవాడు చనిపోయాడు మిగిలినవారి పరిస్థితికూడా ప్రమాదకరంగావుంది ఈవిషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు

చక్కెరపై సుంకం

కలకత్తా, ఏప్రిల్ 25 పండదాంమీద ఎక్సైజు సుంకాన్ని కొంత తగ్గించడం కన్నా పండదారవాడకాన్ని విస్తరింపజేయగల యితరమార్గం లేదని చక్కెరపై ఎక్సైజు డ్యూటీని తగ్గించమనీ కోరుతూ ఆర్థికమంత్రికి ఛీంతి చక్కెర మిల్లుల యజమానులు తంతి పంపుతున్నారని తెలపోంది

కర్నల్ భటాచార్య: పాక్ వైఖరి మారినట్లుతెలియలేదు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26 లెఫ్టినెంట్ కర్నల్ భటాచార్య విడుదల విషయమై పాకిస్తాన్ వైఖరి మారిందన్న పంతి తమకేమీ తెలియదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ వాజపేయికి తెలియజేశారు శిక్షపై శ్రీ భటాచార్య అప్పీలు చేయబోతున్నారని, ఆయన కుటుంబమూ ఒక కథనం నియమించిందని చెప్పారు

సరిహద్దుగ్రామంపై పాకిస్తానీల దాడి: 15 వేలధనం దోపిడి

చండీగఢ్ ఏప్రిల్ 26:

ఏ ఎల్ 3 4 రాత్రి 8 మంది పాకిస్థానీలు భారత సరిహద్దులో ప్రవేశించి ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హిరన్‌వాలి గ్రామంపై దాడి సల్పారు

వారు తుపాకీ పిస్తోళ్ళు కత్తులు మొదలైన ఆయుధాలతో వచ్చి ఆరు ఇళ్ళపై దాడి చేశారు రు 15 000 విలువగల ఆస్తిని దోచుకుని పారిపోయారు

ఈ వివరాలను నేడు రాష్ట్ర విధాన్ సభలో పంజాబ్ ఆంతరంగిక మంత్రి శ్రీ మోహన్‌లాల్ వెల్లడిచేశారు

వారు దొంగ వస్తువుల వ్యాపారులై వుంటారని వారికి అరెస్టు కావింపబడ్డ నలుగురు భారత దుస్తులతో సంబంధమున్నదని వారు తెల్పారు

నేతాజీ జాడపై ఆందోళన

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ హెచ్చరిక

కలకత్తా ఏప్రిల్ 25 పశ్చిమ బెంగాల్‌లోని చోర్‌పూరి ఆశ్రమం స్వాములవారి ప్రకారదానందజీయే నేతాజీ అనే ప్రకటనలు ప్రబలంగా వున్నాయి దర్యాప్తుకై ఆందోళనలు ధలు జరుగుతున్నాయని తెలుస్తోంది ఈవిషయంలో పశ్చిమ బెంగాల్ ఒకప్రకటన చేసింది ఈ పందర్భంలో శాంతిభద్రతలకు భంగకరమైన ఏ చర్యను ప్రభుత్వం సహించదు తమకు ఆశ్రమ కార్యదర్శికాసిన లేఖ ప్రకారం స్వామి కారదానందజీ నేతాజీకాదు అనేదియత్ నేతాజీ కుటుంబానికి సంబంధమేలేదు అని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది

బోధ ప్రభుత్వం యీ విషయంలో ఎటూ ఏమీ చెప్పలేదనీ, స్వయంగా స్వాములవారితో ప్రభుత్వం ఎట్టి సంప్రతింపులు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపలేదనీ అందులో పేర్కొన్నారు

అంతర్జాతీయ తపాలా బిళ్ళల ప్రదర్శనం

భారత్‌కు యోగ్యతాపత్రం

న్యూయార్కు, ఏప్రిల్ 25 ఇరవై మార్చి 30 నుండి ఏప్రిల్ 1 వరకు జరిగిన అంతర్జాతీయ తపాలా బిళ్ళల ప్రదర్శనలో భారతదేశానికి యోగ్యతాపత్రం లభించింది

అమెరికాలో భారత తపాలాబిళ్ళల ప్రదర్శనం కుదరదని శ్రీ రాయ్ పూర్వమన్నా అందాలు ఇటీవల పి ఎస్ పి జాతీయ నిర్వాహకవర్గ తీర్మానంతో పాటు పి ఎస్ పి నుండి తిరుగుళ్ళ అధికార పత్రం వచ్చిందని, అందులో పోలిస్టు పత్రు ధోరణిని పి ఎస్ పి గుర్తించినట్టుగా కనబడటం లేదని శ్రీ రాయ్ తెల్పారు పోలిస్ పత్రం తన సూత్రాలను తప్పి ఎన్నడూ నడవదని వారు విదేశీకరించారు

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పోటీలలో డా రాధాకృష్ణన్, డా జాకీర్ హుస్సేన్‌లకు పోలిస్టు పత్రం మద్దతు నిస్తుందని, ఇతర అభ్యర్థులకు గూర్చి అసలే పట్టించుకోలేదనీ శ్రీ రాయ్ తెల్పారు ముజారీ పంచాయతీలఫెడరేషన్ ఏర్పాటుకు పోలిస్టు పత్రం ఒక శ్రేష్ఠ వ్యాపార యూనియన్ సంస్థను ప్రారంభించేందుకు నిర్ణయించిందని వారు చెప్పారు.

పోలిస్టు పత్రు ప్రేడీ యూనియన్ ఉద్యోగులు జూన్ 1962 లో గోరఖ్‌పూరులో పత్రు పక్షం కాపాడ్డానికి పోరాడుతారని తెల్పారు

ఎట్నా అగ్నిపర్వతం

కాటేనియా, ఏప్రిల్ 25: ఎట్నా అగ్నిపర్వతంనుంచి రణగొణ ధ్వనులు, పల్లపిపొగలు రావడం ప్రారంభమయినవి నిముషానికి 10 పేలుళ్ళు జరిగినవి

నిదుడు మే లో అతి భయంకరంగా ఈ అగ్నిపర్వతం పేలింది

సైనిక పాఠశాల - మద్రాసు

బాలబాలికలకు పబ్లిక్ పాఠశాల

మరునటి తరగతులు 1962 జూలై నుండి ప్రారంభము ప్రవేశ పరీక్ష 1962 మేనెల 17, 18 తేదీలు

1962 జూలైనెలలో మద్రాసు రాష్ట్రములో క్రొత్తగా ప్రారంభింపబోయే సైనిక పాఠశాలలో వుండే ఖాళీలను భర్తీ చేయడానికి ఈ క్రింద పేర్కొనబడిన వివిధ తరగతుల వయో పరిమితికి చెందిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

పాఠ్యక్రమం ఈ పాఠశాలలో చక్కని విద్యాబోధనతోపాటు మంచి నడవడికను క్రమశిక్షణను పెంపొందించే పాఠ్యేతర కార్యక్రమాలు క్రీడల మరియు శరీర పుష్టిని కల్గించు ఉంటాయి ఈ పాఠశాల విద్యార్థులను ఇండియన్ సర్టిఫికెట్ పరీక్షకి ఇచ్చే వాస్తవంలోపు మేనల్ డిఫెన్స్ అకాడమీలో ప్రవేశ పరీక్షకి విద్యార్థులను తయారుచేస్తుంది

ప్రవేశము 9నుండి14సంవత్సరాల వయస్సుకల విద్యార్థులకు Vనుండి IX తరగతులలో ఈ క్రింద వివరించిన ప్రకారము వారివారి వయస్సుకు తగిన విధముగా ప్రవేశము అర్హమైంది భారతదేశమంతా వివిధ సెంటర్లలో జరుపబడు ప్రవేశపరీక్షలన మవరించి ప్రవేశాలిస్తబడును

1962 జూలై 2 వ తేదీ నాటికి వయస్సు:

9 సంవత్సరాలు—కాని,	10 సంవత్సరాల లోపు	—	V క్లాసు
10 „ — కాని	11	—	VI క్లాసు
11 „ — కాని,	12	„ —	VII క్లాసు
12 „ — కాని	13	„ —	VIII క్లాసు
13 — కాని,	14	„ —	IX క్లాసు

పాఠశాల రుసుము ఐదు భోజనం ట్యూషను పాఠ్య పుస్తకాలు, స్టేషనరీతో కలిపి విద్యార్థికి రూ 1900 లు శేష వెలకి రూ 200 లు చొప్పున వది మాసాలు.

దుస్తులకు : మొదటి సంవత్సరం విద్యార్థికి రూ 300 లు, ఆ తరువాత ప్రతియేటా రూ 150 లు

జాగ్రతకు డిపాజిట్ చేయవలసిన సొమ్ము విద్యార్థికి రూ 250 లు, ఈ సొమ్మును విద్యార్థి పాఠశాలను విడచి వెళ్లిపోయేటప్పుడు వాపసు చేస్తారు.

స్కాలర్‌షిప్పులు : మద్రాసు రాష్ట్రములో స్థాపించబడియే ఈ సైనిక పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం ఉదారముగా స్కాలర్‌షిప్పులను ఇచ్చే పథకాన్ని ప్రారంభించింది విద్యార్థి ప్రతిభ—ఆర్థిక పరిస్థితులను ఆధారముగా చేసుకొని ఇవ్వబడే ఈ స్కాలర్‌షిప్పులు ఈ క్రింది విధముగా ఉంటాయి:

ఆదాయం	స్కాలర్‌షిప్‌గా ఇచ్చే మొత్తం
నెలకు రూ 200 లు వరకు	పాలకు రూ 1 900
	రూ 1 425
	ఇనిగాక దుస్తుల అలవెన్సు మొదటి సంవత్సరం విద్యార్థికి రూ 300లు ఆతరువాత ప్రతిసారీ రూ 150లు
నెలకు రూ 600 లు వరకు	పాలకు రూ 950
„ రూ 1 000 వరకు	రూ 475

ప్రవేశ పరీక్ష ఫలితాలను బట్టి ప్రమాణము నిర్ణయిస్తున్న/ఇదివరలో నిర్వహించిన జి సి ఇ మరియు ఇతర ర్యాంకుల రక్షణ కాలో దానికి సమానమైన ర్యాంకులలో పనిచేసేవారి కొడుకులకు కేంద్ర ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు లభిస్తాయి

నిర్ణీతమైన దరఖాస్తు ఫారములో 1962 మే 7వ తేదీకి పంచక 2 రూపాయలు విలువ కలిగిన స్టాంపు వేయబడిన పోస్టల్ ఆర్డరుతో ఆనరరీ సెక్రటరీ సైనిక్ స్కూల్ సొసైటీ వారిపేర వెల్లించి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ కాలేజ్ కాంపౌండ్ నుంగంబాకం మద్రాస్ అనే చిరునామాకి పంపించవలెను

నిర్ణీతమైన దరఖాస్తు ఫారములకు ప్రాస్పెక్టస్‌కు 1 రూపాయి విలువ కలిగిన పోస్టల్ ఆర్డరును ఆనరరీ సెక్రటరీ సైనిక్ స్కూల్స్ సొసైటీకి చెల్లించవలసినదిగా పంపి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ కాలేజ్ కాంపౌండ్ నుంగంబాకం, మద్రాస్ 6 ఆనరరీ శ్రీకటరీ సైనిక్ స్కూల్సు సొసైటీ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ న్యూఢిల్లీవారి నుండినూ పొందవచ్చును

ప్రవేశపరీక్ష ఇండియాలోని ఆయా వివిధ కేంద్రాలలో 1962 మే 17, 18 తేదీలలో జరుగుతుంది

DA 63172

ఆదా చేయుచూ సంపాదించండి

సేవింగ్స్ అక్కౌంటు

వడ్డీ 3% జరుపబడును

పొదుపు చెకుర్లు పరకు కొనుటకు తీసుకొనవచ్చును

1 నుండి 5 వేల ఎక్సెడ్ డిపాజిట్లు

వడ్డీ 4% నుండి వడ్డీ 5% జరుపబడును

దేనా బ్యాంక్

దేవకరన్ నాన్‌జీ బ్యాంకింగ్ కం లి

తమిళనాడు అంతటా దేవకరన్ నాన్‌జీ బ్రాంచీలు

బోర్డు మీద కర్టెన్ పోలు కొంటాం!

100 కు మించిన ఆఫీసులు

30 సేఫ్ డిపాజిట్ వాల్టులు కలవు

బ్యాంకింగ్ మరియు విదేశమారకపు వ్యవహారములు జరుపబడును

పి పి గాంధి మేనేజింగ్ డైరెక్టర్

DA 63172

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర మా॥ శుక్ల పక్షమి
1962 సం॥ ఏప్రిల్ 27 శుక్రవారం
శు॥ పక్షమి ఉ 7-12; అనుమి తె 5-39; ఉ తె 12-27, వర్జ్యం సా 4-18 ల 5-50 శు
బ॥ నవమి ఏప్రిల్ 28 శనివారం
శు॥ నవమి తె 3-38; శ్రవణం ప 11-32; వర్జ్యం ప 3-18 ల 4-49 శు

ఆంధ్రపత్రిక

ప్రచురణకు మొదలిడిన
పరపర భువిప్రియము తన మహిమంబున భగము భా
కీరుంబు పని పేయుటకిని
పవనాత్మజుడు పరమదర్శపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర బ॥ సప్తమి
శుక్రవారం

అణ్వస్త్ర పరీక్షలు

నిరుడు రష్యా అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించి నప్పుడు ప్రపంచ ప్రజానీకమేగాక సమితికూడా రష్యాను మందలించింది. ఈ మందలింపు ఫలంగా అమెరికా నాయకత్వం వహించి పనిచేసింది. ఇప్పుడు అమెరికా పరీక్షలు ప్రారంభించి నప్పుడు ప్రపంచ ప్రజలు ఇదివరకు రష్యాను అసహ్యించు కున్నట్లే అమెరికా చర్యను కూడా సహించ రాదనడంలో ఆశ్చర్యంలేదు. ఇక సమితిలో మందలింపుఅన్నది ప్రత్యక్షంగా జరిగినా, జరక్క పోయినా రష్యాను మందలించిన దానితోనే ఈ మందలింపు కూడా ఇమిడివుంది.

ఈ పరీక్షలను ప్రారంభించడానికి అమెరికా చెబుతున్న కారణాలు రెండు (1) రష్యా విరుదు అణ్వస్త్రపరీక్షలు సాగించివుంది గనుక, తాము కూడా సాగించని పక్షంలో వెనుకపడిపోతామన్న భయం (2) అణ్వస్త్రపరీక్షల నిల్పుదలకు, పరిశీలనతో కూడిన ఒప్పందానికి రష్యా అమోదించ లేదు కనుక, ఈ పరీక్షలు చేయక తప్పలేదు. (ఇప్పటికైనా, రష్యా అందుకు అమోదిస్తే ఈ పరీక్షలు ఆపుతానని అమెరికా అంటున్నది)

ఇందులో మీ ఒక్క కారణము విశ్వసించ వలసిన అవసరం లేదు. ఎందుచేతనంటే అమెరికా ఇప్పుడు పరీక్షలు సాగించక పోయినంత మాత్రం చేత వచ్చిన నష్టమేమీ లేదు. నిజానికి రష్యాకన్నా అమెరికా ఎక్కువగ అణ్వస్త్ర పరీక్షలు చేసింది. అంతేగాక అణ్వస్త్ర బలంలో రష్యాకన్నా అమెరికాదే పైచేయిగా వుంది ఈవిషయాన్ని లండన్ టైమ్సు వాషింగ్టన్ విలేఖరి ఈ నెల నాల్గున ఇట్లా వ్రాశాడు "అణ్వస్త్రాల విషయంలో అమెరికాతో సమాన స్థాయికి రష్యా ఇంకా రాలేదనే ఇక్కడ (అమెరికాలో) అంతా అనుకుంటున్నారు. ఈ విషయం రష్యాకు తెలుసు, అమెరికాకు తెలుసునని రష్యాకూ తెలుసు." అట్టి సందర్భంలో ఈ పరీక్షలను ఎందుకు ప్రారంభం చేసినట్లు?

అదిగాక, పరిశీలనకు ఒప్పుకుంటూ రష్యా అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల ఒప్పందంపై సంతకాలు చేస్తే అపడానికి తన సంసిద్ధతను అభివ్యక్తం చేస్తున్న అమెరికా ఆ ఒప్పందం ఇంకా కుదిరేది, కుదరంది పూర్తిగా తెలియకముందు ఎందుకు ఈ పరీక్షలు ప్రారంభం చేసింది? నిష్యా ఈ పరీక్షలను కొనసాగించడం నేరంఅన్న అమెరికా ఇప్పుడు తానై అదేపనిఎందుకు చేస్తున్నదో? జనీవాలో ఈ విషయమైన సమాలోచనలు ఇంకా పూర్తికాలేదు. ఆ సమాలోచనలలో తటస్థ రాజ్యాలు కొన్ని ప్రతిపాదనలు చేశాయి వాటిపై ఇంకా చర్చ పూర్తికాలేదు

రష్యాకు నిజాయితీ లేదన్న ఆరోపణ వుండనేవున్నది ఆ ఆరోపణను అమోదించడానికి కూడా ఎవరికీ అభ్యంతరం లేదు అయినా జనీవాలో తటస్థ రాజ్యాల సూచనలపట్ల ఆదేశమే గాక బ్రిటన్ కూడా సుముఖ భావాన్ని ప్రదర్శించి వుంది బ్రిటిష్ పార్లమెంటులో ప్రభుత్వాధినేతలు తటస్థరాజ్యాల ప్రతిపాదనల సంగతి తేలే దాకా పరీక్షలు ప్రారంభం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఇప్పుడు అమెరికా చర్యవల్ల ఆ హామీలు కూడా భంగపడి పోయినాయి

ఈపరీక్షలుఇప్పుడుసాగిస్తున్నందువల్ల పరిస్థితి అతి విషమంగా తయారైపోతున్నది జనీవా సమాలోచనలు జరుగుతున్నందువల్లఏర్పడ్డసామ్యపరిస్థితి ఇప్పుడు దెబ్బతినిపోతున్నది అమెరికా పరీక్షలను ప్రారంభించే పక్షంలో తాను కూడా వాటిని ప్రారంభిస్తానని రష్యా ముందునుంచీ చెబుతూనే వుంది, ఇప్పుడు ఆ మాటను ఆ రాజ్యం చెల్లించు కోదనడానికి ఆస్కారం ఎక్కడా లేదు. అంతేగాక ఈ పరిస్థితి ఇట్లా విషమం కావడం వల్ల బెర్లిన్, జర్మనీ సమస్యలు కూడా జటిలమయ్యే అవకాశం వుంది

పరిస్థితి ఇట్లా విషమిస్తుందని తెలిసి అమెరికా ఈపనిచేయడం అనుచితం అంతేగాక శ్రీ రస్సెల్ శ్రీ నెహ్రూవంటి వారు తమ పరిశీలనకు ఒప్పుకుంటా రష్యా ఆమోదించడానికి (1) రష్యా అణ్వస్త్రపరీక్షలు సాగించివుంది గనుక, తాము కూడా సాగించని పక్షంలో వెనుకపడిపోతామన్న భయం (2) అణ్వస్త్రపరీక్షల నిల్పుదలకు, పరిశీలనతో కూడిన ఒప్పందానికి రష్యా ఆమోదించ లేదు కనుక, ఈ పరీక్షలు చేయక తప్పలేదు. (ఇప్పటికైనా, రష్యా అందుకు అమోదిస్తే ఈ పరీక్షలు ఆపుతానని అమెరికా అంటున్నది)

ప్రదేశ్ కాంగ్రెస్ తరఫున పరిశీలకుని ప్రవర్తన

రాష్ట్రకాంగ్రెస్‌కు విశాఖజిల్లా పరిషత్ సభ్యుల ఆక్షేపణలు

(స్వకీయ విశేషము)

విశాఖపట్నం, ఏప్రిల్ 26: శ్రీయుతులు ఇలపర్తి సత్యనారాయణ (ఎం ఎల్ ఎ), కంచర్ల శ్రీ రామమూర్తి (ఎం ఎల్ ఎ), ఎ అప్పన్న పాత్రో (ఎం ఎల్ సి), పాలి సీతారామరాజు, తదితర జిల్లా పరిషత్తు సభ్యులు సమావేశమై—జిల్లా పరిషత్ అధ్యక్షుడని విషయమై ప్రదేశ్ కాంగ్రెస్ తరఫున పరిశీలకులుగా వచ్చిన శ్రీ కొండిపూర్ణన్న ప్రవర్తించిన "ప్రవర్తనను" ఖండిస్తూ తీర్మానములను ప్రదేశ్ కాంగ్రెసు వారికి తెలియచేశారు

నిన్న 23 4 62 తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రదేశ్ కాంగ్రెస్‌వారి ఆదేశానుసారం సమావేశానికి హాజరు కాగా, ప్రదేశ్ కాంగ్రెస్ వారిచే నియమింపబడిన పరిశీలకులు శ్రీ కొండి పూర్ణన్నగారు సాయంకాలం 5 గంటలకు సమావేశము ప్రారంభమునుచేసి, జిల్లా కాంగ్రెసు సభ్యులు 40 మందిలో 37 మంది హాజరుకాగా వారి అంతిమతులు తీసుకొని, శ్రీ పి. వి జి రాజారావుగారు కేవలం వ్యక్తిని ఛైర్మన్ పదవికి అభ్యర్థిగా ప్రతిపాదిస్తూ యున్నాను "అని ఒక తింతి పంపియున్నారు యా, తిరువారి శ్రీ పరిమిళయా గారి ఇష్టమండిహూడా శ్రీ పి వి జి రాజారావు ప్రతిపాదించిన అభ్యర్థికి బలపరుస్తూ సమ్మతి తెలుపుతూ తింతి పంపినారనీ, ఇరువురూ కాంగ్రెస్ సభ్యులే కాబట్టి వారిద్దరిలో ఎవరికి ఓటువేసినా కాంగ్రెస్ సభ్యులకు ఒకటే అని రహస్యంగా తేలు ఒక్క దేశ్ కాంగ్రెస్ వారికి మరి శ్రీ రాజారావుగారికి ఫోనుచేసి మాట్లాడి రేపుఉదయము 9 గంటలకు ప్రకటన చేయనని శ్రీ కొండి పూర్ణన్న ప్రదేశ్ కాంగ్రెస్ ఆదేశమునకు, ఎదేశ్ కార్యదర్శికు వ్యతిరేకముగా తెలిపియున్నారు

మరుసటి దినము ఉదయము 9 గంటకు మీటింగ్ జరుగునని చెపుతూ వెళ్లిపోయారు ప్రాథమికమైన ఆక్షేపణయిచ్చుటకు అవకాశము యివ్వలేదు కాన హైదరాబాదులో వున్న కాంగ్రెసు పెద్దలకు ఈ విషయాలన్నీ తెలియజేసుకొంటిమి

పార్టీ సమావేశములో జరిగిన సంఘటనను గూర్చి "ఆంధ్రపత్రిక"లో పడిన వార్తను పురస్కరించుకొని విశాఖజిల్లా పరిషత్ అధ్యక్షుడు మరియు కోటేశ్వరి వారిలో ఒకరైన శ్రీ కొట్టాడి శ్రీకాకుళం మూర్తి యిలా ప్రకటిస్తున్నారు, "

"జిల్లా పరిషత్ అధ్యక్షుడబిలోటీకి అధికారకాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక పద్ధతిలో విద్యాసంస్థ శ్రీ పి వి జి రాజారావు ప్రమేయములేదు, ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు శ్రీ కొండి పూర్ణన్న సమావేశపరిచిన సమావేశములో బాహాటంగానూరిగిన తీవ్ర ఘర్షణలో శ్రీ పి వి జి రాజారావు అసలే సంబంధములేదు జిల్లా పరిషత్ కాంగ్రెసుపార్టీ సభ్యులను కలుసుకున్న ఒక సందర్భంలో పి ఒక్క అభ్యర్థి కాదా తాను బలపరచాలని, శేషా వ్యతిరేకించాలనే ఉద్దేశము తనకు లేదని, తనను శేర్కొనకుండా స్వేచ్ఛగా వ్యాయంగా ఒక అంగీకారానికి రావడానికి శాంతపరచి శ్రీ పి వి జి రాజారావు కాబోటంగా చెప్పివున్నారు కూడా, అంతు చేత శ్రీ పి వి జి రాజారావు ఈ విషయంలో తీసుకున్న తీరు కాదు

సమావేశములో జరిగిన ఘర్షణ కూడా కాంగ్రెసుకు అంతర అభ్యర్థిగా ఆయన నుద్దేశించి కాదు నిజానికి, కాంగ్రెసు సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలకుడు నిర్ణయము తీసుకోకుండా అలంకరణ కల్పించే దృష్టితో యిదంతా చేయబడినది

కాంగ్రెసేతర సభ్యులకు పోటుచేసే హక్కును నేను అడగలేదు సభ్యత్వపు రద్దును తొలగిస్తే పోటుచేసే అధికారము సభ్యులకు లేదు అని ఎన్నికకు పోటీలేక అభ్యర్థి అయిన జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని సలహామేరకు, ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకుడు జిల్లా మేరకు తన అధికారము నిరాకరించబడినది సభ్యులు జిల్లాలో కాంగ్రెసు వాదులు కానివారి కొందరి పేర్లకూడా చేర్చబడినవి. ఇవి నిజమైన ఆక్షేపణీయాంశము "

దేశంలో పత్రికలు: విటాచీ విమర్శ

కాలాలంపూర్, ఏప్రిల్ 26: భారతదేశంలో 80 శాతం ప్రజలకు దేశంలో జరుగుతున్న సంగతులు కూడా తెలియవని అందుకు కారణం వారు వార్తాపత్రికలు చదవకపోవటమేనని అంతర్జాతీయ వార్తాపత్రికలపట్టణ విలేకరుల సంఘపు ఆసియా ప్రతినిధి, శ్రీ వి విటాచీ నేడు స్థానికులతో పరిశీలన సమావేశంలో పల్లెటూరిలో తన అనుభవాలను వివరించారు.

ఆసియా వార్తాపత్రికలు విరివిగా ప్రచారంలోకి రావలసిపోవటానికి ఆ పత్రికలు అనుసరిస్తున్న పాతపద్ధతులే కారణమని వారు తెల్పారు ఉదాహరణకు ఒక వార్తాపత్రికలో విలేఖరులే తేరని వార్తా సంస్థలు సంతోషకరమైన తప్పు, సానుకూల వార్తలు అందులోవుండేవి కావని వారు చెప్పారు

కొత్తపద్ధతులు అనుసరించటానికి ఆసియాలోని కొన్ని పత్రికలు సుముఖత చూపటంలేదు తమ అవసరాలనుగురించి అని ఇప్పుడిప్పుడే మారటానికి యత్నిస్తున్నాయని వారు తెల్పారు

ఈ సమస్య కొద్ది సంవత్సరాలలో పరిష్కరింపబడగలదని కొందరు నమ్మిస్తున్నారని వారు తెల్పారు

మంత్రి జవాబులపై సభ్యుని విమర్శ

లోక్‌సభలో సభాపతి మందలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 సభ్యులు ప్రశ్నలకు మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇచ్చిన సమాధానాలను గురించి పి యస్ పి సభ్యుడు శ్రీ జాన్ పాయ్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధంగా వున్నాయంటూ సభాపతి శ్రీ హుకాం సింగ్ నేడు లోక్ సభలో ఆ సభ్యుని మందలించారు

ప్రశ్నోత్తరాల సమయం చివరలో శ్రీ జాన్ పాయ్ "ఒక ఉపమంత్రి నిరంతరమే చేయబడలేనిదిగా ప్రభుత్వానికి మీరాక సమస్యలు చెప్పండి లేదా మంత్రి శ్రీ పశ్నలన్నీ అలా ఆపివుంచండి" అని సభాపతికి సూచించారు.

శ్రీ హెచ్ ఆర్ విశ్వనాథ్ మాట్లాడుతూ "జాన్ పాయ్ చెప్పినది అసంబద్ధమైనది మంత్రి ఇచ్చిన సమాధానాలు స్పష్టంగానే వున్నాయి" అన్నారు

సరిగా వ్యవహరించలేకపోతే సభాపతి జాన్ పాయ్‌ని తీసివేయగలరా ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగుతున్నాయి శ్రీ హుకుం సింగ్ ఆ వ్యాఖ్యలను పద్దుపరచాలని కోరారు.

సభ్యుడు తన విషయంలో మరింత జాగ్రత్తగా వుండాలి ప్రశ్నలకు సమాధానాలు ఎలా వస్తున్నాయి, సభవారు గమనిస్తున్నారు మంత్రి శ్రీ ఇబ్రహీం వివరించినంత స్పష్టంగా సమాధానాలు చెప్పేందుకు ప్రయత్నిస్తూనే వున్నారు ఒకవేళ ఏ సభ్యుడయినా ఆ సమాధానం తృప్తిగాలేదని భావిస్తే ఇతర పద్ధతుల ద్వారా తన తీర్పు చేయవచ్చును ఏమయినా తన వ్యాఖ్యలు మాత్రం కూడదు "

జాన్ పాయ్: నా వ్యాఖ్యలు తీవ్రంగా కనుపిస్తే నాకు విచారకరం కలుగుతున్నది మంత్రి గారు నాకంటే గౌరవనీయులు అనుకోవడం జరిగింది "

సుశీలా నయ్యర్: ఈ విషయమై కచ్చిత దర్శనంకా కోట్టి వేయండి

సభాపతి తిరువారి అంతం ప్రకటించారు

సిగరెట్ కొరత

గుడివాడ, ఏప్రిల్ 26 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పొగాకుమీద కూడా హెచ్చుపన్ను పడుతుందనే ఊహతో పూరిలోని టోపు వ్యాపారులు పరుకు బయటపెట్టని కారణంగా గత మూడు రోజులనుంచి సిగరెట్లు దొరకటంలేదు పొగాకుగారి కాని చెప్పటానికి అలవికాకుండా వుంది (స్వ వి)

పొగాకుకు రైతులు తమ పొదిపంటలను స్వేచ్ఛగా వినియోగించుకొనే హక్కు లేకపోవడం అన్యాయమంటే ఉంటున్నది పంట ఇంటికిరాగానే, ఋణదాతలిచ్చిన రైతులకు తమ కిచ్చిన అప్పుల్లోంచి పొగాకు పాత అప్పు తీరి తీరకపోయినే, నేద్యపు అప్పులకై రైతు మళ్లీ ఋణగ్రస్తుడవుతాడు ఋణదాత రైతుకు అరకొరగా పిల్చి పిల్చిచెల్లిస్తాడు. వ్యవసాయం ఒక లేక పోవాధిగానే ఉంటున్నది కాని, అది జీవనాధిపత్యక వృత్తిగా లేదు, పైగా కోతకైన తరువాత ధాన్యపు ధరలు పెరిగేంతవరకు రైతు కాచుకొని ఉండలేడు

ఒక ముఖ్య విషయం మేము ముందుపట్టే కాలంలో వ్యవసాయపు పనులు కొనసాగించడానికి రైతుకు పంటకే డబ్బు అవసరమవుతుంది అంతేగాక కోతకైన తరువాత పచ్చి పంటగులు, పశ్చాలకు ఇతర పాంక్షిక ఆహారాలకు కూడా డబ్బు ఖర్చుపెట్టవలసి ఉంటుంది రైతుకు తన ధాన్యాన్ని నిలవ ఉంచుకొని కొంగలమంచి ఎలుకలమంచి, ప్రకృతి వైపరీత్యంనుంచి కాపాడుకోవడానికి తన సాంతి గ్రామంలో కానీ తగిన సౌకర్యములుండవు స్థోమతు కలవారు కొంతమంది పాంప్రదాయ పద్ధతులపైన ధాన్యం నిలవ ఉంచుకొంటారు కానీ ఇది పాటురకం పద్ధతులు చిటికలు మరుదేశ ప్రజలందరికీ 15 కోట్ల తిండికి సరిపోయేటంత ధాన్యం సష్టమవుతోంది ఇంతేగాక ధాన్యాన్ని విక్రయించేందుకు ఒకస్థలం నుంచి మరోస్థలానికి రవాణా తీయడంలో మరికొంత ధాన్యం నష్టమవుతుంది ఇందులో కష్టనష్టాలున్నాయి, ధాన్యం ఉత్పత్తిదారునికి చేరవేసి ఎక్కువ ధర పలికేందుకు తక్కువ, ఈ ఇబ్బందులన్నింటి దృష్ట్యా అతనికి సహాయం ఎంతో అవసరం

జమీందార్, కౌలుదారుల్లో మిగతా జేజమందిరా గిడ్డంగుల నిర్మాణ పథకాన్ని అమలుపరిచి నిజానికి రైతులకు సహాయపడాలని సంకల్పం 1958లోనే ఇండియా నిలవధాన్యాలంకు వారిని నియమించిన అభివృద్ధి కార్యాలయ పరిధి విచారణ సంఘం తయారుచేసిన నివేదిక వల్లనే గిడ్డంగుల నిర్మాణ పథకం ఏర్పాటయింది (ఇంతేకుండంగు అనేక ముఖ్యమైన అభివృద్ధికర కుటీలు, కమిటీలు యీ విషయం గమనిస్తూ గిడ్డంగుల నిర్మాణమే మార్గమని సూచించాయి)

కాగా మొంటులో 1958 సంవత్సరం వ్యవసాయం ఉత్పత్తుల (అభివృద్ధి, సరియగు గిడ్డంగులు) కార్పొరేషన్ చట్టం అమలు పరిచేందుకు ఈ పథకానికి ఒక నిత్య నూతన స్వరూపం ఏర్పరిచింది

వ్యవసాయదారులకు సంబంధించిన యీ సమస్య కూలా తీర్చకపోవడం, తక్కువ పరిష్కరించడంవలనికి అవసరమున్నదని విధాయక సంఘం నివేదికలో తెలియజేసింది. "గిడ్డంగులు అంతరాటులోగల ప్రాంతం వాటి కార్యక్రమాన్ని సమన్వయపరచడానికి చేసే కృషిని రైతులే తమకులగానీ, వాటి కొరకు చేసే కొడ్డుకూడానీ చేయవలసిన పనులలో పాల్గొనమన్నారు" అని నివేదికలో ఉంది భారతప్రభుత్వం రాష్ట్రాలకు నిధులను అమోదిస్తూ 1958 సం॥ లో జాతీయ సహకార (అభివృద్ధి గిడ్డంగుల నిర్మాణం) సంఘాన్ని ఏర్పాటు చేశారు తిరువిధంగా కేంద్ర, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషనులు ఏర్పడినాయి

గిడ్డంగుల అభివృద్ధి

1958 సం॥ లో ప్రభుత్వరంగంలో ప్రకారికా పథకాలలో ఒక భాగంగా గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమం ఆరంభించింది కాగ్రెస్ పద్ధతులలో ధాన్యం నిలవకుండడం, ఉత్పత్తిదారునికి సుఖవిధ పద్ధతులపై పరపతి సౌకర్యాలు కల్పించడం, పేద కుటుంబాలవారు, పైకివాపస్తులకు ఏ సంస్థఅయినా ఆరంభదశలో ఎన్నో చిక్కులకు గురి అవుతుంది ఆలోగాదడం కచ్చితపరుచారి కాళ్లపైన లేచి నిలబడేదశ వస్తుంది అయితే లేక వానికి ప్రయత్నం చేపట్టువారు పిల్లలు కింద పడకుండా కాపు పూనుకొని నిలబడగల స్థైర్యం వస్తుంది అలాగానే సహకరించడం కూడనిదిగా అవుతుంది ఉద్దూలో ఒకవస్తువు ఉంది మన కాకతి ప్రధానమంత్రి తరచుగా యీ పద్ధతిని మనకు జ్ఞాపకం చేస్తూ వుంటారు.

1958 సం॥ లో కాలంగ గిడ్డంగులలో యీ కార్యక్రమం ఆరంభమైంది ఇప్పుడు కేటిసంఖ్య 24 కు పెరిగింది ఈ గోదాములలో దాదా 1,66 09,776 ల నిలవచేసే 8,08 060 స్థలం టాలు ధాన్యంకన్నా నిలవఉంది మరుదేశంలో ధాన్యం నిలవకై ఇప్పుడు 8,72,160 టన్నులకు పెరిగింది ఈ గోదాములలో 100 కి 81 శాతంలు నిలవ ఉంచబడ్డ గిడ్డంగులలో నిలవవున్న వస్తువులకు పరిమితులు పెట్టి బ్యాంకులు 3,12,09,000 లు అప్పులు ఇచ్చినాయి

గిడ్డంగులలో ధాన్యం నిలవబెట్టి బ్యాంకులు అప్పులిస్తాయి అంటేగాక ఉత్పత్తి దారులు విధిలేక తమ పంటలను అమ్ముకోవలసిన పరిస్థితి తప్పిపోతుంది ఈపథకంవల్ల వ్యాపారస్థులకు కూడా ఎంతో మేలు చేకూరుతున్నది బ్యాంకులనుంచి వారికి విస్తృతి ప్రాతిపదికపై ఆర్థికసహాయం పొందే అవకాశం ఏర్పడింది ఈపథకం లేకపోయి వట్టయితే వ్యక్తిగత లావాదేవీలపైన బ్యాంకులు కట్టుబడినమరకులు తరిమివుల విధించి ఉండేవి ఈ పథకం వ్యాపారస్థులతో కూడా వ్యాప్తి చెందింది భవిష్యత్ అభివృద్ధి కాగలదు ఇప్పటికన్నా ఇంకా ఎక్కువగా యీ సౌకర్యాలను వినియోగించుకోవాలని గిడ్డంగులసంస్థ ఆశిలాషు ఇప్పుడు పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంది, 1959 60 సం॥లో మొదటి 80 మంది వ్యాపారస్తులు 15 మంది ఉత్పత్తి దారులు యీ సౌకర్యాన్ని వినియోగించు కొన్నారు ఇప్పుడు మొదటి 76 మంది వ్యాపారస్తులు 21 మంది ఉత్పత్తి దారులు మేలు పొందుతున్నారు మిగిలిన భాగాన్ని సహకార సంఘాలు, ప్రభుత్వం ఉపయోగించు కొంటున్నాయి

పాత కాలపు సంప్రదాయానికి కట్టుబడివుండే వ్యవసాయ తరగతికి చెందిన వున్నవారు కూడా గిడ్డంగులను ఉపయోగించుకోవడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు అయితే క్రమేణ గిడ్డంగులు ఉపయోగించుకోవడం బాగా ప్రచారంలోకి రావాలంటే కష్టపడక తప్పదు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో పనిచేస్తున్న గ్రామసేవకులు అనర్థకం పొందిన సాంకేతిక విద్యగణనిబ్బంది సేవలను వినియోగించుకోవాల్సి ఉంటుంది కనీసం నూటికి 75 మంది వ్యవసాయదారులు ధాన్యం వెంటనే నిలవచేసుకోవడానికీ, పరపతి సౌకర్యాలు పొందడానికీ గిడ్డంగులను ఉపయోగించుకోగలరని కార్పొరేషన్ భావిస్తున్నది

ప్రభుత్వ యంత్రాంగం బ్యాంకింగ్ సంస్థలు సహకారసంఘాలు మున్నగు వివిధస్థాయిలలో నిరవధికంగా కృషి జరిగితే యీ లక్ష్యాన్ని సాధించడం సులభం ఇటీవల ఏర్పడిన పంచాయతీ రాజ్యపు కేంద్రాలు కూడా ఇందులోకి కార్యక్రమాలకై ఉపయోగిస్తే ఇవి మరీ సుకరమవుతుంది

ప్రభుత్వసహాయం

గిడ్డంగుల కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనడం, యీ పథకానికి మూలస్థంభం లాంటిది, రాష్ట్ర గిడ్డంగులసంస్థకు రాష్ట్రప్రభుత్వ మూలధనం ఏటా కూటికి 50 లక్షల బాటుమంది ప్రసుతానికి యీ మొత్తం దూ 10,85,000 లు ఉంది రాష్ట్ర గిడ్డంగులసంస్థ జైరెక్టర్ల మండలిలో కలుసుకు ఉన్నతోద్యోగులను కూడా ఉపయోగించుకోవడానికి ఇంకా కొంతకృషిచేయడంతో యీ పథకం లో కాలం పడుతుంది గ్రామీణ ప్రజా రాష్ట్రప్రభుత్వ భాగస్వామ్యం మరీ బలపడింది ఈ మండలిలో సహకార సంఘాల రిజిస్ట్రారు కాకుండా ఇంజనీరు వ్యవసాయజైరెక్టరు, మేనేజింగ్ జైరెక్టరుకున్నారు మేనేజింగ్ జైరెక్టరు డిప్యూటేషన్‌మీద యీ సంస్థలో పనిచేస్తున్నారు ఈ కలుపుకున్న తోడోద్యోగులేగాక వ్యవసాయశాఖ మండలిలో కూడా ప్రభుత్వం జైరెక్టర్ల మండలిలో నామినేట్ చేసింది.

కేంద్రప్రభుత్వం కూడా, కేంద్ర గిడ్డంగులసంస్థ వీరెస్వీద్వారా, రాష్ట్ర గిడ్డంగులసంస్థ కార్యక్రమాలలో పాల్గొనుచున్నది మిగిలిన 50 శాతం మూలధనం కూడా కేంద్రప్రభుత్వం చెల్లిస్తున్నది, జైరెక్టర్లమండలిలో ఇద్దరు నామినేట్ చేస్తుంది మేనేజింగ్ జైరెక్టరు, మండలి అధ్యక్షులు కాకుండా వీరెస్‌ను ఆమోదించే కూడ్డు కేంద్ర ప్రభుత్వానిది

రాష్ట్రగిడ్డంగులసంస్థ, ఇతరప్రభుత్వ వీరెస్వీలు, సహకారసంఘాలు ఇంకా కన్నిమీద సమన్వయం ఏర్పడ్డానికి ఎంతో అవకాశముంది ఉదాహరణకు, కార్తగా విస్తరిస్తున్న మార్కెటింగుశాఖ రాష్ట్రంలో గిడ్డంగులను ఆరంభించడానికి అనువైన వ్యాపార కేంద్రాలను గూర్చి భోగట్టా సేకరించి, ఆ సమాచారాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు తెలియజేస్తుంది క్రమబద్ధమైన మార్కెటు కేంద్రాలకి సమీపంలోగల గిడ్డంగులను ఏర్పాటు చేయడం జరుగుతుంది

(సశేషం)

రాష్ట్రంలో గిడ్డంగులు

—పథకం పట్టు పార్శ్వోత్తరాలు

శ్రీ మీర్జా అన్వార్ బేగ్
[రాష్ట్ర గిడ్డంగులసంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్]

లేఖలు

థిఫైర్డు టీచర్ల విడ్డలు స్కూలు జీతాలు

ఆర్యా, రిటైర్డు ఎస్ జి టి యొక్కయు, రిటైరు ఉపాధ్యాయుల యొక్కయు విడ్డలకు స్కూలు జీతములకు కంపెనస్ యివ్వవలె వారిచే పూర్తి జీతములు కట్టించుచున్నారు. వారు 30-40 ఏండ్లు తమ వృత్తమును ధారపోసి ప్రభుత్వఉద్యోగాలు నిర్వహించి మునిలిచి రైతు, పూర్తిగా, అజాయముడికి పోలేదు పిల్లలకు సౌకర్య బాధపడుచుండ-వారి పిల్లలకు యీ మామూలు స్కూలు జీతము కంపెనస్ యిచ్చి సంరక్షించుట మిక్కిలి ధర్మం కావున ప్రభుత్వమువారు పంటకే పుత్రిత్వులకు జారీచేయు మిక్కిలి ప్రాధాన్యము గలదాని

(ఆదోని) కిషనరావు శివరామయ్య

* * *

హిందీ పండితులకు యోగ్యత ఖు

ఆర్యా, మన రాష్ట్రపరిషత్తులలో అనేక హిందీ పండితులు, హిందీ పరీక్షలను నడుపుచున్న మీ కేంద్ర ప్రభుత్వమువారు జారీ నిన్నటిది తమ 22-4 1962 ప్రకటనద్వారా రిజిస్ట్రేషన్ చేసియున్నారు దానిప్రకారం, సమీప భారత హిందీ ప్రచారసభ, మద్రాసువారి 'ప్రవీణ', హైదరాబాదు హిందీ ప్రచారకసభవారి 'విద్వాన్', హిందీ సాహిత్యసమ్మేళన, అలహాబాదువారి 'హిందీ సాహిత్యవిశారద', మీ మీ (హిందీ) శ్రేణితో సమానమని రిజిస్ట్రేషన్ అయియున్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని పెద్దతరగతి స్కూళ్ళలో హిందీ పండితులుగా నియమింపబడుటకు మద్రాసు ఎడ్యుకేషనల్ సర్వీసులో, 18 వ, నియమము ప్రకారము దక్షిణభారత హిందీ ప్రచారసభ, మద్రాసువారి "ప్రవీణ-ప్రచారక్" గాని హైదరాబాదు హిందీ ప్రచారసభవారి "విద్వాన్-శాస్త్ర" గాని అయిఉండవలెను

హిందీ సాహిత్య సమ్మేళనవారి 'విశారద'గాని 'రత్న'గాని అయినట్లయితే హిందీ పండితులుగా నియమింపబడుటకు తగిన శ్రవణ-ప్రచారక్" గాని "విద్వాన్-శాస్త్ర" గాని అయి ఉండవలసిన నియమమున్నది ఆ నియమములో (యాలు 18) సన్నది హిందీ విశారదగారి యోగ్యత 'ప్రవీణ' లేక 'విద్వాను'కు సమానమైనప్పటికి ఈ 'విశారద' అర్హత కలిగి ప్రవీణ లేక విద్వాన్ అవకాశము కలదు కాబట్టి అయితే హిందీ యోగ్యత ప్రవీణ లేక విద్వానుకు సమానము కనుక వారు కేవలము ప్రచారక్ లేదా ప్రవీణక్ గాని "శాస్త్ర" గాని అయిఉండవలసిన అవసరమే లేదు

అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వమువారు మద్రాసు ఎడ్యుకేషనల్ రూలు 18 ను సవరించి, హిందీ సాహిత్యవిశారద లేక రత్న పాసు అయిన అభ్యర్థులకు అవకాశము జరుగకుండ చేసారని ప్రార్థించుచున్నాము.

(హైదరాబాద్) కే వి ఎస్ శర్మ

* * *

గోదావరి ఆనకట్ట తలుపులు హెచ్చుచేయాలి

ఆర్యా, నిర్మలంలను, ఇతర కేంద్ర మంత్రులను, ధవళేశ్వరముపద్ద గోదావరిపై నున్న ఆనకట్ట తలుపుల హెచ్చు చేయడంవల్ల రెండువంటకు సమృద్ధిగా నీరు యుండుటేగాక అనవసర భూమిని పొసుకు తీసుకుపోగలదని జాన్ హెలలా ప్రళయమంటం పాట్లకు నల్లనీరు సమృద్ధిగా యివ్వకపోవుటవలన పాలాలకు కలుగుతున్నవని చెప్పుచున్నారు దీనివల్ల ఆహార ధాన్యాలు రెండుజిల్లాలలోను రెండు రెట్లు హెచ్చు చేయవచ్చునని, కృషి పాయము చేసేవారికి, పంటకర్చ కూడుచుకు నుందునని తెలిసినది

ఇంజనీర్ల మాటలు ఆధారముగా చేసుకొని తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల ప్రజలు, ఆనకట్ట తలుపుల పంటకే హెచ్చు చేయించవలసినదిగా ప్రభుత్వమును కోరుట ప్రారంభించిరి

1955 సంవత్సరం ఏప్రిలునుండి 1961 వ సంవత్సరం డిసెంబరు వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాలలో మాట్లాడుటకు అవకాశం చిక్కినప్పుడల్లా ఈ విషయమును ప్రభుత్వమును కోరిన సభ్యులలో నేనొకడను

కాని దురదృష్ట కారణాల ఏడు సంవత్సరాలయినా అనినజరగలేదు ఎప్పుడు ప్రారంభం అవుతుందో, అసలు ప్రారంభం అవుతుందో లేదా తెలియదు

స్వాతంత్ర్యం రానిపూర్వం, కచ్చిత తరువాత గంగా, యమునా మున్నగు పెద్దనదులు పొందలు, చిన్న చిన్న కాలువలకు వరకు ఏదోఒక ప్రాజెక్టు కట్టి నీరు పంటకు వీలున్నట్టి గోదావరి నీటిని వృథాగా సముద్రంలోకి పోకుండా చేయుటకు గాను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యింతవరకూ ఒక్క రూపాయి పని చేయలేదని చెప్పుటకు చింతించుచున్నాను

యిప్పటికైనా పెద్దప్రాజెక్టులకూ

కాశ్మీర్‌లో పాక్ హక్కు ఎలాంటిది?

భారత కరపత్రంలో పాక్ దుష్ప్రచారానికి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కాశ్మీర్‌లోని పాక్ దురాక్రమణను తొలగించే విషయంలో ఓర్పుతోనూ, సహనంతోనూ వ్యవహరించటానికి భారత్ సిద్ధంగా ఉందనీ, అయితే దురాక్రమిత ప్రాంతాన్ని పాకిస్తాన్ ఇతోధిక దురాక్రమణకు సాధనంగా వినియోగించటానికి భారత్ అనుమతించజాలదనీ నేడు వెలువడిన అధికార కరపత్రం హెచ్చరించింది

'కాశ్మీర్ పరిస్థితి–ప్రధానాంశాలు' అనే శీర్షికతో విడుదలైన ఈ అధికార కరపత్రంలో కాశ్మీర్ విషయంలో భారత్ తాను చేసిన వాగ్దానాలను మన్నించటంలేదనే నిరంతర పాక్ ప్రచారానికి సమాధానమిచ్చారు

కాశ్మీర్ విషయంలో సమితికి చేసిన వాగ్దానాలను మన్నించనిది పాకిస్తాన్‌మాత్రమేనని భారత్ కాదనీ ఈ కరపత్రం వివరించింది

'భారత్ పాకిస్తాన్‌ల విషయం నియమితమైన ఐక్యరాజ్య సమితి సంఘం (యునిసిక్) 1948 ఆగస్టు 13 న చేసిన తీర్మానాన్ని భారత్‌పాక్‌లు రెండూ ఆమోదించాయి ఈ తీర్మానంలోని మొదటిభాగం యుద్ధవిరమణను విధించింది ఈ భాగాన్ని ఆ నాటి నుండి ఈనాటివరకూ పాకిస్తాన్ ఉల్లంఘిస్తూనే వచ్చింది

ఈ తీర్మానంలోని రెండవభాగం అక్రమిత కాశ్మీర్ ప్రాంతంనుండి పాకిస్తాన్ తన అక్రమదళాలనూ సాధారణ దళాలనూ ఉపసంహరించుకోవాలని విధించింది తీర్మానంలోని ప్రథమ ద్వితీయ భాగాలు జరిపిన జాతి అమలు జరుగవలసిన మూడవ భాగం శాంతియుతంగా జమ్మూ కాశ్మీర్ ప్రజల స్వతంత్రాభిప్రాయాన్ని తెలుసుకునే పద్ధతిని సూచిస్తున్నది

ఈ తీర్మానంలోని ప్రథమ ద్వితీయ భాగాలను, అంటే యుద్ధవిరమణ, క్రమ అక్రమదళాల ఉపసంహరణను, నిర్వర్తించవలసినది ముఖ్యంగా పాకిస్తాన్ ఈ రోజువరకూ పాకిస్తాన్ ఈ బాధ్యతలను నిర్వహించలేదు తీర్మానంలోని ప్రథమ ద్వితీయ భాగాలను త్రోసిరాజని తృతీయభాగాన్ని అమలు జరపటం కష్టానికి ముందు బండిని కట్టటంవంటిదే ఇది యునిసిక్ తీర్మానానికి అనుగుణంకాదు

జనవాక్యసేకరణను సాధ్యం చేయవలసిన బాధ్యత భారత్‌దికాదు పాకిస్తాన్‌దే కాశ్మీర్ నుండి దళాల నుపసంహరించవలసి వచ్చేసరికి పాకిస్తాన్ దాన్ని కంజేసింది జనవాక్యసేకరణలో విజయం సాధించే నమ్మకం లేదంటుల్లతిన చట్టవిరుద్ధమైన ఆక్రమణను పటిష్టం చేసుకోవటానికి తగినంత కాలయాపనకు పాకిస్తాన్ పూనుకుంది

అంగబల్ల సమితి సంఘాలలో, పర్ ఓవెన్‌డిక్సన్ (1950) డాక్టర్ గ్రాహం (1951 52) లలో జరిపిన సుదీర్ఘ సంప్రతింపులలో పాకిస్తాన్, తన సైనికదళాల ఉపసంహరణ విషయంలో యునిసిక్ తీర్మానాన్ని తన కనుగుణంగా మార్పించుకోవాలని ప్రయత్నించింది

కాశ్మీర్ సమస్య సలముకానిఉన్న ఆర్థిక రాజకీయ సైనిక పరిస్థితులు పరిణతి చెందుతున్నాయని డాక్టర్ జారింగ్ ప్రస్తావించటం, దక్షిణ పశ్చిమాసియాలలోని దేశాలమధ్య గల సంబంధాల తీరులో మార్పు రావటం, యునిసిక్ తీర్మానాల కనుగుణమైన యథాస్థితిని పునరుద్ధరించటం సాధ్యంకాదని సమితి ప్రతినిధి డా॥ గ్రాహం నిర్ణయించటంవల్ల ఈ సమస్య నేడున్న పరిస్థితులో యునిసిక్ తీర్మానాని కనుగుణంగా కరిష్కారం కావటం సాధ్యంకాదని తేలిపోయింది

కాశ్మీర్ భారతదేశంలో కలసిపోయిన తరవాతి ప్రధాని నెహ్రూ కాశ్మీరీ ప్రజల కిచ్చిన వాగ్దానాన్ని పటుకొని పాకిస్తాన్ చాల కాలక్రితమే పాకిస్తాన్ దురాక్రమణను పూర్తిగా తొలగించిన తరువాత అవసరమైతే కాశ్మీరీల అభిప్రాయాన్ని తెలుసుకోవటం జరుగుతుందని ప్రధాన మంత్రి కాశ్మీర్ ప్రజకు హామీ ఇచ్చారు

ఈ హామీని కాశ్మీర్ ప్రజలకు మాత్రమే యివ్వటం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి కాశ్మీర్ భారత్‌లో చేరుతుందా పాకిస్తాన్‌లో చేరుతుందా అనే విషయం నిర్ణయించటానికి కాదు కాశ్మీరీ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేది ఇక్కడ పాకిస్తాన్ ప్రశ్న ఎక్కడనుండి వస్తుంది? కాశ్మీర్‌లో పాకిస్తాన్‌కుగల హక్కు ఏమిటి? ఏ హక్కు ననుసరించి జమ్మూ కాశ్మీర్‌లలోని మూడవవంతు పైబడిన భాగంలో పాకిస్తాన్ తిష్ట వేసింది ప్రజాస్వామ్య విధానాన్నే త్రోసిరాజన్న పాకిస్తాన్ ఏ హక్కు ననుసరించి జనవాక్య సేకరణను కోరుతున్నది దురాక్రమణదారుడు దురాక్రమితుని అనే లో భాగం రావాలని ఎలా కోరగలడు?

కాశ్మీరీలకు భారత్ యిచ్చిన హామీకి సంబంధించినంతవరకూ ఆ హామీని నెరవేర్చటంకన్నా ఎక్కువే జరిగింది ఇదివరకే దురాక్రమణను ఖాళీచేయి నిరాకరించటం ద్వారా పాకిస్తాన్ కాశ్మీరీలు స్వయంనిర్ణయ హక్కును వినియోగించుకునే అవకాశాన్ని అడ్డుపడటానికి ప్రయత్నించింది

జనవాక్యసేకరణ సాధారణ ఎన్నికల వలెనే ఒక గుర్తించబడిన ప్రజాస్వామ్య పద్ధతి 1947 ఆగస్టులో పాకిస్తాన్ ఏర్పడినదాదాపు ఇంతవరకూ అక్కడ ఒక్క సాధారణ ఎన్నికకూడ జరుగలేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి అయితే దాంలోపున కాశ్మీర్‌లో వరోజున ఓటింగు హక్కు ప్రాతిపదికపై రెండు సాధారణ ఎన్నికలు జరిగాయి భారత్ లో ఇటీవలే తృతీయ సాధారణ ఎన్నికకూడ జరిగింది అని ఈ కరపత్రం వివరించింది

పాకిస్తాన్‌లోనూ పాక్ అక్రమిత కాశ్మీర్‌లోనూ ఈనాడుఉన్న పార్లమెంటరీ ప్రజ స్వామ్యాన్ని గురించి ప్రజాస్వామ్య విలువలను గురించి వ్యాఖ్యానించటం అనవసరం ముస్లిం లీగ్ నాయకులు మతిభ్రమించిన కరాచ్యాన్ని కోరుకున్నారు పాకిస్తాన్ తన ఇచ్చవచ్చిన సిద్ధాంతాల ననుసరించవచ్చు కాని భారతదేశం తనఅఖండత్వానికి స్థిరత్వానికీ స్వాతంత్ర్యానికీ బూజపడిన ముతకసిద్ధాంతాలవల్ల భంగం రానీయదు' అని ఈ కరపత్రం విశదీకరించింది

జి. టి ఎక్స్‌ప్రెస్‌కు కొద్ది ప్రమాదం

గంగినేనివద్ద ఒక బోగీ పట్టాలు తొలగిన సంఘటన

విజయవాడ, ఏప్రిల్ 26 నేటి ఉదయం మద్రాసు సెంట్రల్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ గంగినేని స్టేషన్ సమీపిస్తుండగా, ఇంజన్‌వైపుండే 4 వ బోగీ పట్టాలు తప్పినది ప్రయాణీకులకు ఎలాంటి గాయాలు తగలలేదు

గంగినేనిస్టేషన్ యిక్కడికి ఉత్తరంగా 31 కిలోమీటర దూరంలోవుంది తెల్లవారుఝామున 4—30 గంటలకు యిక్కడికి రావలసివుండిన జి టి ఎక్స్‌ప్రెస్ విజయవాడ చేరుకునేటప్పటికి కొన్ని గంటలు ఆలస్యమవుతుందని, త్వరలో మామూలుగా రైళ్లరాకపోకలు జరిగేట్లు దూడబడుతుందని తెలిసింది రైల్వే డివిజనల్ అధికారులు ఇక్కడుండి ప్రత్యేక రైలులో ప్రమాదస్థలానికి వెళ్లారు

వేరుశనగ ఎగుమతికి గరిష్ట పరిమితి

బొంబాయి ఏప్రిల్ 25: కాస్ట్ ఫీస్ వేరుశెనగకాయల ఎగుమతి గరిష్ట పరిమితిని చేరుకున్నదని ఇకపై ఎట్టి దరఖాస్తులు ఆమోదించబడవని ఎగుమతుల సంయుక్తాధికారి నేడిక్కడ ప్రకటించారు

1960 లో ఎగుమతులకు విడుదలచేయబడిన వేరుశెనగకాయల కోటా ఎగుమతి వ్యవధి 1961 మార్చి చివరనుండి 1962 మార్చి చివరవరకు పొడిగింపబడింది

భూకంప సూచనలు

ఉప్సాలా (సెంట్రల్ స్వీడన్) ఏప్రిల్ 26 ఇక్కడవున్న స్వీడిష్ సీస్మో గ్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎక్కడో భూమి కంపించటమే ఆధారాలు కనుంచాయి అయితే పసిఫిక్‌లో అమెరికా జరిగించిన అణ్వస్త్ర రీతులవల్ల భూమి కంపించినట్లు భావింపజాలమని ఆ ఇన్‌స్టిట్యూట్ ప్రధానాధికారి శ్రీ డుడా చెప్పారు

పశ్చిమచైనా సరిహద్దులను భారత్ అతిక్రమిస్తున్నదట

పెకింగ్ అసందర్భారోపణ

పెకింగ్, ఏప్రిల్ 25 చైనా భూభాగంపై భారత్ మరికొన్ని అతిక్రమణలు చేసిందని ఏప్రిల్ 21 వ తేదీన చైనాప్రభుత్వం భారతప్రభుత్వానికి నిరసన తెలియచేసింది ఈ నిరసన పత్రాన్ని నేడిక్కడ ప్రకటించారు

భారతదళాలు పశ్చిమరంగంలోని చైనా–భారత్ హద్దుల వద్ద అనేక పర్యాయాలు మళ్లీ మళ్లీ అతిక్రమిస్తూవచ్చాయనీ, స్వతంత్ర ప్రతిపత్తిగల చైనా ప్రాంతం సింగిమాంగ్ ఉయ్‌ఘుర్ లోనికి చొచ్చుకొనివచ్చాయనీ ఈ లేఖలో చైనా ఆరోపించింది

భారతదళాలు ఈవిధంగా చేయటం బహిరంగంగా సరిహద్దుల యథాస్థితి పతిక్రమించటమేనని, అలాగే భారత దళాలు టిబెట్–భారత్ సరిహద్దుల యథాస్థితి పతిక్రమించి చైనాకు చెందిన చిన్నప్రాంతాల వాక్రమించాయనీ చైనా తన నిరసన తెలియచేసింది

చాలకాలంగా భారత్–చైనా సరిహద్దులవద్ద సైనికకేంద్రాలనుస్థాపిస్తూ వచ్చి భారత్ యిటీవలి నెలలలో తన సైనికబలాన్ని పటిష్టంచేసుకుంటుందని ఈ ఈ పత్రికలో చైనా ఆరోపించింది

సాయుధ చర్యలతో చైనాను తగుసమయంలో రెచ్చగొట్టటానికి భారతదళాలు సన్నాహాలుచేస్తున్నట్లు న్యూఢిల్లీనుండి వార్తలు అందుతున్నాయని, తీవ్రఫలితాలకు దారితీసే ఇటువంటి చర్యలను భారతప్రభుత్వం కట్టిపెట్టాలని తీవ్రంగా అరికట్టవలసినదనీ చైనా ఈ లేఖలో తెలియచేసింది

ఏప్రిల్ 11 వ తేదీన 25మంది భారత సైనికులు దాదాపు 10 కిలోమీటర్ల దూరం చైనాప్రాంతంలోకి చొచ్చుకొని వచ్చారనీ, ఏప్రిల్ 18 వ తేదీన మరి రెండు భారతబృందాలు చైనా ప్రాంతంలో ప్రవేశించాయనీ ఈనిరసన పత్రం ఆరోపించింది

రచనా వ్యాసంగానికి రాజన్‌బాబు సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిలు 25 పదవీ విరమణానంతరం కొంత వ్యవధిని సాహిత్య రచనకై వినియోగిస్తానని అన్యాయిలు శ్రీ రాజేంద్ర ప్రసాద్ డాక్టర్ హిందీ రచయితల పథిలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

ఈ హిందీసంఘాల అధ్యక్షుడు డైవ శ్రీ మహర్షీ యీ సందర్భంలో అధ్యక్షునికి ఒక బంగారు పుష్పకాల సంపుటీకరణాన్ని బహూకరించారు

పత్రం ఆరోపించింది

ఇందువల్ల సరిహద్దు ప్రాంతాలలోకి ప్రమాదం ఏర్పడుతుందనీ పంపుకరణ ప్రమాదాలకాలు ఎక్కువకాలాయనీ ఈ లేఖలో చైనా హెచ్చరించింది

ముఖ్యాంశాలకు సమ్మతిస్తే కెనెడీతో చర్చలకు సిద్ధం

కృశ్చేవ్ ప్రకటన ఫలితాలు లేనిపక్షంలో చర్చ వృథా అంటూ వెనుకటి వైఖరిలో మార్పు

న్యూయార్క్, ఏప్రిల్ 25

అతి ప్రధానమయిన అంశాలపై ముందుగా వప్పందం కుదుర్చుకునే పక్షంలో మళ్లీ అనగా రెండవసారి శ్రీ కెనెడీతో సమావేశం కావడానికి శ్రీ కృశ్చేవ్ సిద్ధంగానే వున్నారని ఒక అమెరికన్ ప్రచురణకర్త శ్రీ గార్డనర్ కాల్స్ నేడు చెప్పడించారు "లుక్" మ్యాగజైన్‌కు ఈయన సంపాదకుడు డెక్ మనీస్ రిజిస్టర్ అండ్ ట్రిబ్యూన్ కంపెనీకి అధ్యక్షుడు గత శుక్రవారంనాడు 2 గంటల 50 ని నేపు కృశ్చేవ్‌తో క్రెమ్లిన్‌లోగోష్ఠిజరిపివున్నాడు

"సమావేశం వల్ల చెప్పతోదగిన ఫలితాలేమయినా వుంటే పక్షంలోనే సమావేశం జరగాలన్న కెనెడీ వాదనతోనే నిన్నటి ఏకీభవిస్తున్నాను ఘర్షణ యుద్ధాన్ని, నిరోధించేందుకు మిమ్మల్ని ఒక నిర్ణయం చేసే విషయంలో ముందువస్తవ్వందం ఏదయినా కుదరాలి" అని శ్రీ కృశ్చేవ్ వివరించారు

కమ్యూనిజం అంతిమలక్ష్యం మొదలు పని జెనీవా నిరాయుధీకరణ చర్చల వరకు అన్నీ ఈ గోష్ఠిలో ప్రస్తావనకు వచ్చాయి దీనిని "టక్" ప్రచురిస్తున్నది

శ్రీ కాల్స్ ఈ సమావేశానికి ముందు తమ ప్రతిపాదనల గురించి పోలియట్ అధికారులతో చర్చించ లేదన్నారు కృశ్చేవ్ వ్యాఖ్యలను వెల్లడించడానికి ముందు అమెరికాచుబడిన ప్రతి ప్రతిని చేచి వుండటానికికూడా తాను అంగీకరించినట్లు చెప్పారు

రక్షణకోసం, జాతీయ విముక్తికోసం జరిగే పోరాటాలను, యుద్ధాలను కృశ్చేవ్ సమర్థించారు ప్రపంచ నిరాయుధీకరణ వప్పందం అంతిమత్వరలో జరుగుతుందని కూడా కృశ్చేవ్ ఆశించడంలేదు వియన్నాలో మొదటిసారి గత జూన్‌లో కెనెడీని కలుసుకున్నపుడు సుముఖతయిన అభిప్రాయమే కలిగిందని కృశ్చేవ్ తెలిపారు

కెనెడీని రష్యాకు ఆహ్వానించి చర్చలు పెడితే ఏమన్నా ప్రయోజనం వుంటుం దనుకుంటున్నారా? అని కాల్స్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రయోజనం వుంటుందనే తాము ఎల్లప్పుడూ భావిస్తున్నామన్నారు ఇంకా ఇలా చెప్పారు

"వియన్నాలో నిరుడు కెనెడీతో మాట్లాడాను పరిస్థితిని సమీక్షించడంలో అభిప్రాయ భేదాలుండినవి పరిష్కారం కావలసిన అంశాలపై వప్పందం కుదరలేదు ఎరుయినా ఆ సమావేశం ఫలితంగా ఇప్పుడు ఒకరికొకరు బాగా అర్థంచేసుకుంటున్నాం తేలవలసిన విషయాలేమిటో స్పష్టమైనవి రెండవసారి సమావేశం ఎక్కడ జరగాలి అన్నది అంత ముఖ్యమైనదికాదు ఇప్పుడు ముఖ్యమైనదేమంటే ఈపాటి జరిగే సమావేశం విఫలం కారాదు వియన్నాలో కలుసుకున్నపుడు ఒకరి పరిస్థితి ఒకరు, ఒకరి దృక్పథాన్ని ఒకరు తెలుసుకున్నారు సమస్యలపై తీవ్రంగానే భేదించాం రెండవసారి సమావేశం జరిగి అదికూడా ఇలాగే ముగిస్తే ఎవరికీ తృప్తిలేకపోగా ఆశాభంగం కలుగుతుందికూడాను"

"అయితే అంతర్జాతీయ ఉద్రిక్తతలు పెరిగేపక్షంలో హఠాత్తుగాసమావేశం జరుపవలసివస్తే రావచ్చు ఆ విధంగా సైనికంగా ఘర్షణనునిరోధించవచ్చు"

"శ్రీ కెనెడీ రష్యా రావాలనే కోరుకున్నాను కాని 1960 లో యు–2 గూఢచారి సంఘటనపట్ల ఇంకా మా దేశంలో తీవ్రంగా భావిస్తున్నారు"

"అసలు అప్పటికే మేము ఐసెన్‌హోవర్‌కు ఘనస్వాగతం చేస్తున్నాం కాని ఆయన గూఢచారి విమానాలను పంపారు ఇది మమ్మల్నుగాయపరచింది అదింకా మానలేదు"

"బెర్లిన్, జర్మన్ వ్యవహారాలపై ఏదో వప్పందం కుదరగల అవకాశాలు కనిపిస్తున్నవి కాని పశ్చిమ బెర్లిన్ నుంచి పాశ్చాత్య సైన్యాలను ఉపసంహరించాలి పశ్చిమ బెర్లిన్‌పై కొత్తగా వత్తిడులు లేకుండా ఈలాగా కాకాల్కిక వప్పందానికి వప్పందానికిగాను ప్రయత్నాలు కొనసాగించడానికి సిద్ధమే ప్రస్తుతి చర్చలకు వ్యవధి నిర్ణయించరాదు"

"పోలియట్ అణ్వస్త్ర పరీక్షలను నేను చూశాను"

1959 లో అమెరికా పర్యటిస్తుండగా శ్రీ కాల్స్ ఒక పారిశ్రామిక శ్రీ కృశ్చేవ్ సమక్షంలో సుకుశ్నారు ఈ రెండవ గోష్ఠిలో వాతావరణం మార్షల్ స్టాలిన్‌తో వుండే ధోరణికంటే భిన్నంగా వుండినదని శ్రీ కాల్స్ చెప్పారు శ్రీ కృశ్చేవ్ ఒక పాశ్చాత్య దౌత్య ప్రతినిధిలో వున్నారని, ఆయన తేలికగా అమెరికా అయ్యిడో, బ్రిటిష్ ప్రధానియో కావచ్చు పని చూచించారు

జులైలో గుల్జారీలాల్ నివేదిక

లోక్‌సభలో మంత్రి వెల్లడి

ట్రిబ్యునల్ కోసం మైనూరు అడగలేదని జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 కృష్ణా గోదావరి జలాల పునఃపంపిణీ విషయం పరిశీలిస్తున్న గుల్జారీలాల్ సంఘం, జులైలోగా నివేదిక సమర్పించవచ్చునని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక్‌సభలో తెలియజేశారు

శ్రీ ధగబల్ ఝా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ కమిషన్ ప్రకటనలో నివేదిక సమర్పించవలసి ఉండేదనికాని సేకరించవలసిన అంశాలు ఇతర సమాచారం చాలా ఉన్నందున పరిశీలన కూడా నిష్పాక్షికంగా జరిపి నందున ఆలస్యమైనదనని మంత్రి తెలియజేశారు

కృష్ణాగోదావరి నదులకు ప్రస్తుతం నదీమండలిలేదని తిరువాతి ఏర్పడుతుందని చెప్పారు

కృష్ణాగోదావరి జలాల పంపిణీ విషయం యావత్తూ, గుల్జారీకమిషన్ పరిశీలిస్తుండగానే, శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణం ప్రయత్నాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనసాగిస్తోందా అని శ్రీ శివనంజప్ప అడిగారు, ప్రణాళికలలో చేర్చిన పథకాలకు, నీరు తప్పకుండా లభిస్తుందని మంత్రి హఫీజ్ మహ్మద్ జవాబు చెప్పారు

ఆయారాష్ట్రాలమధ్య నదీజలాల పంపిణీ విషయం తేల్చడానికి ట్రిబ్యునల్ సు విషయం కోరిందానా మైనూరు ప్రభుత్వం అడిగిందా అనగా అటువంటి అభ్యర్థన ఏదీరాలేదని మంత్రిచెప్పారు

గుల్జారీకమిషన్‌కు విజ్ఞాపన సమర్పించమని మద్రాసు ప్రభుత్వాన్ని అడిగారా అనగా, కేంద్రప్రభుత్వమే అడగలేదు, గుల్జారీకమిషన్ అడిగి ఉండవచ్చు అన్నారు

జూన్ 1 నుంచి రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్య

కొన్ని ప్రాంతాలకు మాత్రం పరిమితం చేస్తూ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 25 రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వచ్చే జూన్ 1 నుంచి నిర్బంధ ప్రాథమిక విద్యాశాసనాన్ని అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

6 నుంచి 8 సంవత్సరాల వయస్సు కల బాల బాలికలందరికీ (అనగా 1954 జులై 1 వ తేదీ నుంచి 1956 సెప్టెంబరు 1 వ తేదీ జన్మించినవారికి) అయిదవ తరగతివరకు చట్టం ప్రకారం ప్రాథమిక విద్యను కలుపుతారు

ఈ క్రింది ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరుగుతుంది – మేడ్చల్ పంచాయితీ సమితి బ్లాకు కరీంనగర్ పంచాయితీ సమితి కరీంనగర్ పట్టణ పురపాలక సంఘ ప్రాంతం, హైదరాబాదు, గద్వాల, వరంగల్లు, వాకిట్టపడోబ్లాకు (వరంగల్లుజిల్లా) కౌనుపూర్ పడోబ్లాకు (కరీంనగర్ జిల్లా) అల్లదురు పడోబ్లాకు (మెదక్ జిల్లా) హుస్నాబాద్ పడోబ్లాకు (నిజామాబాదుజిల్లా), మాడికొండ పడోబ్లాకు (వరంగల్లుజిల్లా) కడప పంచాయితీ సమితి, కోడూరు పంచాయితీ సమితి (కడపజిల్లా) జహీరాబాదు పంచాయితీ సమితి, అత్మకూరు పంచాయితీ సమితి బ్లాకు, కందుకూరు పంచాయితీ సమితి బ్లాకు కొమరోలు, పూసలపాడు పంచాయితీ సమితి బ్లాకు కొమరోలు, దుర్జనాక పంచాయితీసమితి, (మెదక్ జిల్లా) కోటకట్ల పంచాయితీ సమితి బ్లాకు (విశాఖజిల్లా)

విద్యుత్ సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 25 నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలోని దంపూరు గ్రామంలో 10 వ్యవసాయపు పనులకు విద్యుత్ సరఫరా చేయడానికి ఎలక్ట్రిసిటీబోర్డు చీఫ్ ఇంజనీర్ రు 85,300 లు మంజూరు చేశారు

హైదరాబాదు నగరంలోని ఎర్రగడ్డలో పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాలకు విద్యుత్ సరఫరాచేయుటకు చీఫ్ ఇంజనీర్ రు 9200 మంజూరు చేశారు

సోవియెట్ రష్యాకు నూతన రాజ్యాంగం

కృశ్చేవ్ అధ్వర్యాన 97 మంది సభ్యులతో సంఘం ఏర్పాటు

రాజ్యాంగ స్వభావంపై కృశ్చేవ్ వివరణ

మాస్కో, ఏప్రిల్ 26:

రష్యా ప్రధానిగా తిరిగి ఎన్నుకోబడిన శ్రీ కృశ్చేవ్ అధ్వర్యంలో మరి 97 మంది సభ్యులుగల సంఘం, రష్యా కొత్త రాజ్యాంగాన్ని రూపొందించాలని, ఇది 1936 లో స్టాలిన్ చేసిన రాజ్యాంగానికి బదులుగా అమలు అవుతుందని సుప్రీం సోవియట్ నేడిక్కడ సమావేశమై నిర్ణయించింది

శ్రీ కృశ్చేవ్ నూతన మంత్రివర్గం ఏర్పాటు కొద్దిమార్పులు ఒకటి రెండు మినహా పాతవారిగానే ఉన్నది ప్రముఖమైన పాతమంత్రులంతా యథాస్థానాలను తిరిగి పొందగలిగారు విదేశీయ ఆర్థికసంబంధాల మంత్రిమండలి అధిపతిగా శ్రీ మైఖేల్ లెస్కోవ్‌ను నియమించారు

నూతన రాజ్యాంగ రచనాసంఘంలో రష్యాలోని వివిధరంగాలనుంచి సభ్యులను కూడా ఎన్నుకున్నారు వీరిలో రష్యాప్రభుత్వం కొత్తపత్రిక 'ఇజ్వెస్టియా'కు సంపాదకత్వం వహించే (కృశ్చేవ్ అల్లుడు) అలెక్సీ అడ్జుబీ కూడా వున్నారు

నూతన మంత్రివర్గం

మంత్రివర్గ మంతా పునర్వ్యవస్థీకరింపబడుతుందనే పుకారు అదివరకు వున్నదిగాని అటువంటిదేమీ జరుగలేదు కొత్త మంత్రిగా శ్రీ లెస్కోవ్ పేరు ఉపప్రధాన మంత్రుల వెనువెంటనే వచ్చింది బహుశా ఆయన వెనుక నిర్వహించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడని మామూలు మంత్రులకన్నా హోదా అయినదనుకోవాలని భావిస్తున్నారు మార్చి 18 నాటి ఎన్నికలలో నిలబడని శ్రీమతి ఎకాతెరినా ఫురత్సేవా సాంస్కృతికశాఖ మంత్రిగా నియమించారు

అనుకున్న పేరుల్లో శ్రీ క్యోర్జీజుకోవ్ పేరులేదు వెనుక ఆయన విదేశ సాంస్కృతిక సంబంధాల శాఖ అధ్యక్షునిగా వుండేవాడు ఈసారి ఆయనకే శాఖా యివ్వలేదు శ్రీ జుకోవ్ అమెరికా, బ్రిటన్‌లతో సాంస్కృతిక మార్పిడి ఒప్పందాలను సాధించినవాడు మొత్తంమీద శ్రీ నికిటా కృశ్చేవ్ యింకుమించు తన పాత కాబినెట్‌నే పునర్నిర్మించుకున్నారు శ్రీ ఆండ్రీ గ్రోమికో విదేశాంగ మంత్రిగానూ శ్రీ మార్షల్ రొడియన్ మాలినోవస్కీ రక్షణమంత్రిగానూ వెనుకటిలాగే వుంటారు వ్యవసాయ మంత్రిగా వెనుక వున్న శ్రీ ఓల్సన్కీ తన పదవిని కోల్పోగా ఆ స్థానానికి శ్రీ కాన్స్టంటిన్ పినిక్ నియమితులయ్యారు

స్వల్పమైన యీ మార్పులతో శ్రీ కృశ్చేవ్ తనమంత్రివర్గం ప్రకటించే ముందుగానే సుప్రీం సోవియట్ రష్యా విదేశాంగ విధానాన్ని చర్చించి ఆమోదించింది

కొత్త రాజ్యాంగం కృశ్చేవ్ ప్రకటన

మంత్రివర్గం జాబితా కదిదినతర్వాత శ్రీ కృశ్చేవ్ నూతన రాజ్యాంగం ఆవశ్యకతను గురించి ప్రసంగించారు కొత్త పరిస్థితులకు అనుగుణమైన కొత్తరాజ్యాంగం కావాలని ఆయన గత నవంబరులో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో చెప్పారు 21 వ 22 వ పార్టీ కాంగ్రెసులలో తానీవిషయంప్రతిపాదించానని కృశ్చేవ్ పేర్కొన్నారు రాజ్యాంగం సమాజంలోపాటు మారాలి పుదాకారణి 1918 1924,1936 సం॥ లలో మూడు రాజ్యాంగాలు వచ్చాయి నేడు ప్రజలందరికీ చెందే ప్రజాస్వామ్యయుతమైన రాజ్యాంగం రావాలి కొత్త మార్పుల పది ప్రతిబింబించాలి ఇతర దేశాలకు మనకూ గల సంబంధం పది ప్రతిబింబించాలి" అని ఆయన పద నిమిషాలు ప్రసంగించారు. ఆయన పుద్దేశంలో "శాంతియుత సహజీవనం యితర ప్రాథమిక సూత్రాలు మున్నగునవి ముఖ్యంగా కృశ్చేవ్ విధానాలు కొత్తపార్టీ పథకంలో పేర్కొన్నవి" అన్ని కొత్త రాజ్యాంగంలో వుండాలన్నట్లుగా భావిస్తున్నారు

రష్యా సుప్రీం కోర్టు అధ్యక్షుడుగా గోర్కిన్

మాస్కో ఏప్రిలు 26 1957 నుంచి సోవియట్ సుప్రీం కోర్టు చైర్మనుగా వుంటూవున్న శ్రీ అలెగ్జాండర్ ఫ్యోడొరోవిచ్ గోర్కిన్ తిరిగి ఆ పదవికి నియమింపబడ్డారు

'ఆంధ్ర భల్లుకము'

గుంటూరు, ఏప్రిల్ 21 శ్రీ ధనకుధరం వేంకటాచార్య రచించిన 'ఆంధ్ర భల్లుకము' కావ్యమును, శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ అధ్యక్షతన జరిగినసభలో శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి ఆవిష్కరించారు శ్రీ వారణాసి కోటేశ్వరశర్మగారికి ఈ కృతి చదువ్వించబడినది గ్రంథాధ్యక్షుల రోశయ్య కార్యనిర్వాహకుల కృతిభర్తను, కృతిభర్త మాతల వస్త్రములతో సత్కరించారు శ్రీ సి హెచ్ సాంబశివరావు కందన సమర్పణ చేశారు (స్వ వి)

'ఆస్ప్రో' వేసుకోండి తలనొప్పినుండి స్వస్థత పొందండి

స్వస్థత పొందండి!

తల పేలిపోయేలా నొప్పిగా ఉంటే ఎందుకు బాధపడతారు? ఆస్ప్రో వేసుకోండి మీరు నొప్పి పోయినట్లు చూస్తారు. మీకు అద్భుతముగా ఉపశమనము కలుగుతుంది కాని తరువాత కలిగే మందకొడితనము లేక నిస్త్రాణ ఉండదు

ఆస్ప్రో నొప్పిని తలనొప్పిని రొంప మరియు ఫ్లూలను మరియు ఒళ్లు నొప్పులను పోగొట్టుతుంది



మరల నిజముగా స్వస్థత పొందండి!



నొప్పిని పోగొట్టి జ్వరమును తగ్గించే మందులను అన్నిటిని పరిశోధనలు జరిపే శాస్త్రజ్ఞులు పరీక్షించేది ప్రత్యేక గుణములుగల ఒక మందు వాడు ఎత్తి చూపించేది అది మిమ్మల్ని హాయిగా తాజాగా మరియు హుషారుగా ఉంచుతుంది అదే ఆస్ప్రో!

వెంటనే గుణము కలిగించే మందును వెనక్కా ముందూ చూడక వేసుకోండి!

'ఆస్ప్రో' చేకూర్చే ఆరోగ్యము పొందండి హాయిగా – తాజాగా – హుషారుగా ఉండండి

N నికాంప్‌వారి తయారు

ఉడుతగు



గూడ్సుబండ్ల వాహక శక్తి పెంపుదల

నెలకు నాలుగైదు వందల పెద్దపెట్టెలు వాడకం రైల్వే ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

గూడ్సుబండ్ల వాహకశక్తిని అధికం చేయటానికి రైల్వేశాఖ ఏర్పాట్లు చేస్తున్నదనీ, ఇందువల్ల ఒక్కొక్కబండి 75 నుండి 100 శాతంవరకూ అదనపు భారాన్ని రవాణా చేయగలదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడు రాజ్యసభలో రైల్వేబడ్జెట్ చర్చ సందర్భంగా వెల్లడించారు

ఇందుకుగాను నెలకు నాలుగైదు వందల చొప్పున పెద్ద 'లోడ్' వ్యాగనులను ప్రవేశపెట్టాలనీ తద్వారా తృతీయ ప్రణాళికలో అందవా వేసిన సరుకుల రవాణా అవసరాలను ఎదుర్కొనవచ్చునని ఆయన అన్నారు

రైల్వేలలో ఆ మర్తత కనిపిస్తున్నదన్న ఆరోపణను తిరస్కరించి ఉన్న పాధనసంపత్తిలో రైల్వేలు చక్కగా పనిచేస్తున్నాయని మంత్రి అన్నారు ఎక్కువ బొగ్గును రవాణాచేసే విషయంలో రాష్ట్రప్రభుత్వాలు సహకరించి ఎక్కువ బొగ్గు కొనాలనీ, బొగ్గును రైల్వేలలోకి ఎత్తటం దించటం విషయంలో యాంత్రిక పద్ధతులను ప్రవేశపెట్టి ఆయా పరిశ్రమలతో తానుసహకరించాలనీ మంత్రి విజ్ఞప్తి చేశారు

శ్రీలంక, పాకిస్తాన్, బర్మావంటి పొరుగు రాజ్యాలతో పోల్చి రైల్వే ఛార్జీలను పెంచటాన్ని మంత్రి సమర్థించారు

రైల్వేశాఖ మాజీ ఉపమంత్రి శ్రీ కె సంతానం ప్రసంగిస్తూ మీటర్ గేజ్ రైలులను బ్రాడ్ గేజ్ రైలులుగా మార్చటానికి జంటమార్గాల నిర్మాణానికీ, డీసెలు ఇంజనులను ప్రవేశపెట్టటానికీ 4000 కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు 15 సంవత్సరాల దీర్ఘకాల ప్రణాళికను రూపొందించుకొని పని ప్రారంభిస్తే తప్ప రైల్వేలు క్రమంగా అపమార్గం కాగలవనీ, లాభదాయకం కాకుండా పోగలవనీ హెచ్చరించారు ఛార్జీల హెచ్చింపును సమర్థిస్తూ తృతీయ ప్రణాళిక కాలంలో ఛార్జీలను యింకా పెంచటం జరుగదని ఆయన ఆశించారు

రైల్వేలలో తగిన నిర్వహణాశక్తి కనిపించదనీ, రెండవ ప్రణాళిక లక్ష్యాలు పూర్తిగా సాధింపబడనందు వల్ల రైల్వేలు యింతవరకూ సంతృప్తికరంగా పనిచేయగలిగాయనీ ఆయన అన్నారు

శ్రీ కె మాధవమీనన్ ప్రసంగిస్తూ రైల్వేలు ఈవిధంగా ఛార్జీలు పెంచుకుంటూపోతే పారిశ్రామికులు నష్టపోయేయనివారు సేవ చేయగలవో తమకు అర్థంకాకపోవటం లేదన్నారు

కొత్త రైల్వేలవిషయంలో కేంద్రం మైసూరును అలక్ష్యం చేస్తున్నదని అంటూ శ్రీ బసప్పకెట్టి (మైసూరు) హాసన్ మంగళూరు రైలును త్వరలో నిర్మించాలన్నారు

శ్రీమతి అమ్మన్న రాజా (ఆంధ్రప్రదేశ్) తమ ప్రసంగంలో రైల్వేలలో కదీని తగ్గించటానికి ఏ వర్గాలతోనూ సంబంధం తమ విచారాన్ని వెల్లడించారు ప్రయాణీకుల బండ్లలోనూ, అన్ని తరగతులలోనూ, నిద్రించే పెట్టెలలోనూ స్త్రీలకు విడిగా విభాగాలు ఉండాలనీ మగవారితో కలసి ప్రయాణంచేయటం ఆడవారికి కష్టం యిబ్బందిగాఉంటుందనీ ఆమె అన్నారు మధ్యస్థేషన్లలో ఎక్కే ప్రయాణీకుల సౌకర్యార్థం మద్రాస్ హౌరా ఎక్స్ ప్రెస్‌ను నడపాలని ఆమె సూచించారు ప్రస్తుతం ఉన్న మద్రాస్ కలకత్తా మెయిలు మద్రాస్ కలకత్తాలలో ఎక్కే ప్రయాణీకుల అవసరాలను మాత్రమే తీరుస్తున్నదని ఆమె అన్నారు

హైదరాబాద్ నుండి మద్రాస్ బొంబాయిలకు నేరుబండ్లు నడపాలనీ, ఆ బండ్లలో నిద్రించే సౌకర్యాలు ఉండాలనీ ఆమె సూచించారు

ఆ తరువాత సభ గురువారం వాటికి జాయిదాపడింది వాడు రైల్వేమంత్రి చర్చకు సమాధానమిస్తారు

లోక్‌సభలో చర్చ

రైల్వే బడ్జెట్‌పై నేడు లోక్‌సభలో జరిగిన చాలవరకూ చర్చలో రైల్వే బోర్డుపై తీవ్రవిమర్శలు చెలరేగాయి

కాంగ్రెస్ సభ్యులూ ప్రతిపక్ష సభ్యులూకూడ రైల్వేబోర్డుపై పార్లమెంటుకు ఇతోధికమైన జవాబుదారీతనం ఉండాలని కోరారు ఒక పార్లమెంటు సభ్యుడు కాని లేక ఒక అధికారుల కాని రైల్వేబోర్డులో పూర్తి సభ్యత్వం కలిగి ఉండాలని వారు సూచించారు

రైల్వేల విషయంలో నిర్ణయాలు చేసే అధికారం వ్యవహారశాఖనుండి తొలగించి ఇతోధిక సమర్థతను సాధించాలని ఒక సభ్యుడు సూచించాడు

రైల్వే నిర్వహణ నిరాశాజనకంగా ఉందని చాలామంది సభ్యులు అభిప్రాయపడ్డారు

రైల్వే ఛార్జీలను పెంచినందుకు తీవ్రంగా విమర్శిస్తూ ఒక పోలీసు సభ్యుడు యుందు ప్రతిమాడవ తిరగటి ప్రయాణీకునికి కూర్చునేందుకు ఒక చోటు చూపించి ఆ తరువాత ఛార్జీ పెంచండి' అని అన్నారు

కేరళ ముస్లింలీగు సభ్యుడు శ్రీ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ పరిధైన కళకు బండ్లు నడిపిన వారికి బహుమతులను ప్రవేశపెట్టాలనీ లంచగొండితనాన్ని నిర్మూలించాలనీ రైలు క్రాసింగుల సమస్యను జీవ్యాప్తంగా ఎదుర్కొనాలనీ అన్నారు

రైల్వే ఛార్జీలపై పన్ను వసూలు రద్దుచేయటంవల్ల రాష్ట్రానికు ఆదాయం తగ్గుతుందనీ ప్రజలకుకూడ ఇందువల్ల లాభంలేదనీ ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమనీ పునరాలోచన అవసరమనీ శ్రీ పి గోవిందమీనన్ సూచించారు

రైల్వే అభివృద్ధిలో ప్రాంతీయపక్షపాతాలను గణించటంలేదని ఆయన అన్నారు

ప్రయాణీకుల ప్రాణాల, ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ సి బాలకృష్ణన్ అన్నారు రెండవ తిరగటి పెట్టెలు పెంచకపోతే దాన్ని రద్దు చేయాలనీ, రెండవ తరగతికి నిద్రించేపెట్టెలు సుఖంగా ఉన్నాయనీ ఆయన అన్నారు

శ్రీ కె కుమారన్ మూడవతిరగటి ఛార్జీలను పెంచటాన్ని విమర్శించారు రైల్వే పాలనను మెరుగుపరచటానికి పబ్లిక్ అకౌంట్సు కమిటీనిభర్తీ సమయం చేయాలని ఆయన అన్నారు

రైలు ప్రమాదాలను, ముఖ్యంగా ధన్‌బాద్ ప్రమాదాన్ని శాస్త్రీయదృష్టితో జరిపించాలని శ్రీ ఎస్ ఎం బెనర్జీ అన్నారు

రేపటి సమావేశంలో రైల్వేమంత్రి చర్చకు సమాధానమిస్తారు

కోస్తా రవాణాతో బొగ్గు చేరవేత

కొత్తరేట్ల పరిశీలన మంత్రి రాజ్ బహదూర్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 సముద్ర మార్గాలలో రవాణాద్వారా బొగ్గు చేరవేసే రేట్లను పెంచమని భారత సాంకేతిక సంస్థల డైరెక్టర్ల బోర్డు కోరిందనీ బోర్డుపై ఆజమాయిషీ చేసే ప్రభుత్వ డైరెక్టరీ ఈ విషయాన్ని పరిశీలించి పంపిన నివేదిక ప్రస్తుతం పరిశీలనలో ఉందనీ, నౌకా రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు లోక్‌సభలో వెల్లడించారు

ప్రస్తుతం ఉన్న రేట్లు గిట్టుబాటుగా లేవని వీటిని పెంచాలనీ నౌకాయానపు నీలం కోరినట్లు మంత్రి వెల్లడించారు

ప్రైవేటు కంపెనీలకు సబ్సిడీ చెల్లించేబదులు ప్రభుత్వమే బొగ్గు విషయంలో కోస్తా రవాణాకు పూనుకోవాలనే ప్రతిపాదనను గురించి శ్రీ గుహ ప్రశ్నించగా, కోస్తా రవాణాను వ్యాపార రంగానికి వదలివేయాలనీ యిప్పటివరకు ప్రభుత్వం భావిస్తున్నదనీ, ఈ విషయం జాగ్రత్తగా ఆలోచించాలనీ ఊహాగానం తమకిష్టంలేదనీ మంత్రి అన్నారు

1961 మే నుండి ఈ సంవత్సరం మార్చివరకూ 1408106 టన్నులు కోస్తా వ్యాపారా రవాణా అయినట్లు మంత్రి అన్నారు

మద్రాసు శాసనపరిషత్తు సభ్యులుగా నియమితులైన మాజీప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్‌చేత పరిషత్తు అధ్యక్షుడు డా॥ చెరియన్ ఈ మధ్య ప్రమాణస్వీకారం చేయించారు

గుమ్మిడిపూండి ప్రాంతంపట్ల అలక్ష్యం

మదరాసు శాసనసభలో శ్రీ రాఘవరెడి విమర్శ

గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్షాల సవరణలు

మదరాసు, ఏప్రిల్ 26: మదరాసు శాసనసభలో గవర్నరు ప్రసంగంపై నేడు మళ్ళీ చర్చ జరిగినప్పుడు చాలామంది ప్రతిపక్ష సభ్యులు, గవర్నరు ప్రసంగంలో అనేక విషయాలనుగురించి పస్తావన లేకపోవడము విచారం తెలుపుతూ వందనసమర్పణ తీర్మానానికి అనేక సవరణలు ప్రతిపాదించారు నాణ్యతలోపాలు పెరిగిపోతున్న ధరలను అదుపుచేయవలసిన అవసరాన్ని గురించి పలువురు సవరణలలో పొక్కి చెప్పారు

శ్రీ యస్ మనోలింగం (కాం) మాట్లాడుతూ, రాష్ట్ర ఆదాయాన్ని అభివృద్ధిపరచటానికి అవకాశము న్నప్పటికీ భూములనుంచి, ఇండ్లస్థలాలనుంచి గించే 'అగ్రారితి ఆదాయం'పై పన్ను వేయాలనీ బస్సుప్రయాణీకుల పన్నును పెంచాలనీ ఆయన సూచించారు

ప్రభుత్వంలోను, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలోను పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులకు కరువుభత్యాన్ని పెంచవలసిన అవశ్యకతను గవర్నర్ ప్రసంగం ప్రస్తావించలేదని శ్రీ కళ్యాణసుందరం తమ సవరణలో పేర్కొన్నారు పట్నాలలో ముఖ్యంగా మదరాసు, తిరుచి, సేలం కోయంబత్తూరులలో నీటిసప్లయి పరిస్థితిలో ఏర్పడ్డ ప్రతిబంధకములకు నిర్విఘ్నవిద్యాలయాన్ని నెలకొల్పవలసిన అవసరము, కృష్ణా గోదావరిజలాల వినియోగము, చేనేత పరిశ్రమలో పేరుకొని పోయిన నిలవలు యీ మొదలయిన అంశాలను గవర్నర్ ప్రసంగం ఉదహరించలేదని ఆయన విమర్శించారు

వరద భావంవల్ల దెబ్బతిన్న రైతులు యిబ్బందులను తీర్చటానికి గవర్నర్ ప్రసంగం ఎలాంటి ప్రతిపాదనలనుగాని ఉదహరించలేదని శ్రీ పి గణేశన్ (స్వతంత్రపార్టీ) ప్రతిపాదించిన సవరణ పేర్కొన్నది

బీదవారు, పాటకపుజనులు, మధ్యతరగతి ప్రజలకు దుర్భరంగాఉన్న ఈ నివారింపవలసిన ధరలను అదుపుచేయటానికి ఎలాంటి చర్యలు తీసుకొనవలసినదీ గవర్నర్ ప్రసంగం సూచించలేదని ద్రవిడ మున్నేట్రకజగం శాసకుడు శ్రీ వి ఆర్ నెడుంచెలియన్ తమ సవరణలో తెలియజేశారు

శ్రీ ఆర్ కృష్ణస్వామినాయుడు (కాం) మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉండాలంటే ఎన్నికల ప్రచారంలో తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలనికోరారు

డి యంకెబాబు రూపాయికి మూడు పళ్ళు యియ్యాం యిస్తుంచాలని గొడవ చేసే బదులు ఆహారోత్పత్తి వ్యయాన్ని పరిశీలించి ఉన్నట్లయితే బాగుండేదని ఆయన అన్నారు

ఎ రాఘవరెడి విమర్శ

ఆంధ్రసరిహద్దుకు సమీపంలోఉన్న దగిన తోరణంగా గుమ్మిడిపూండి ప్రాంతాన్ని అలక్ష్యంచేస్తున్నారని శ్రీ రాఘవరెడ్డి (స్వతంత్రపార్టీ) ఫిర్యాదుచేశారు

శ్రీ ఆర్ సంబంధం మాట్లాడుతూ కూర్చునేస్థాలలో టంకపరోడ్డు చేయవలసిన అవశ్యకతనుగురించి పొక్కి చెప్పారు

బీదలకు యిండ్లస్థలాలు కేటాయించటం అవసరవిషయంగా పరిగణించి వ్యవహరించాలని ఆయనకోరారు

పంచాయితీల రద్దు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 25 కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలోని వేపరాల పంచాయితీని 8-5 62 నుంచి ఎన్నికలపాటు రద్దుచేసి 81 12 62 న పునర్నిర్మించాలని పంచాయితీ రాజ్ కమిషనర్ ఆదేశించారు

విశాఖజిల్లా ఎలమంచిలి తాలూకాలోని పులపర్తి పంచాయితీనికూడా 8 5-62 నుంచి రద్దుచేసి 8-11-62 న పునర్నిర్మించాలని కమిషనరు ఆదేశించారు

లఘుపరిశ్రమలు ఉత్పత్తి చేసేవస్తువుల విక్రయం

నిరుడు లఘుపరిశ్రమల కార్పొరేషన్‌ద్వారా రు 6½ కోట్ల కాంట్రాక్టులు లభించినట్లు వెల్లడి

మద్రాస్, ఏప్రిల్ 26 1961 మార్చి 81 1962 జనవరి మధ్య పథకాల డైరెక్టరు జనరలుద్వారా లఘుపరిశ్రమలకు రు 6 కోట్ల 44 లక్షల విలువగల కంట్రాక్టులు లభించినట్లు తెలుస్తోంది జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ ద్వారా చిన్న పరిశ్రమల సమితి ముగ్గురు సంపాదించబడినవి

మద్రాస్ ప్రాంతములోని లఘు పరిశ్రమలకే రు 38 82 000 ల విలువగల కంట్రాక్టులు లభించినట్లు కార్పొరేషన్ మద్రాస్ బ్రాంచిద్వారా తెలిసింది

భారతదేశములో లఘు పరిశ్రమలకు కిరాయి కొనుగోలు పద్ధతిని వివిధకాలాలనుంచి యంత్రాలను సేకరించే నిమిత్తం ఏడు సంవత్సరాల క్రిందట జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు

ఈ సంవత్సరం జనవరి 81 నాటికి 7 కోట్ల 22 లక్షల విలువగల 5 802 యంత్రాలను సంపాదించింది యంత్రాల కోసము స్కుటకగా దరఖాస్తులు 2485 మద్రాస్ ప్రాంతమునుండే వచ్చాయి రాష్ట్రాలవారీగా మద్రాస్ 751 ఆంధ్ర 302, కేరళ 469 మైసూరునుండి 918దరఖాస్తులు అందాయి రు 155 లక్షల విలువగల 1928 యంత్రాలను మద్రాస్ ప్రాంతములో సరఫరా చేశారు

అమెరికా డి యల్ ఎఫ్ నుండి 10 మిలియన్ డాలర్లు అప్పు పశ్చిమ జర్మనీనుండి 10 మిలియన్ మార్కు పరపతి రు 80లక్షల 'యు ఎస్' పరపతి ఇంగ్లండునుండి రు 10 లక్షల పరపతి ద్వారా యంత్రాలను తెప్పించే కృషికి కార్పొరేషన్ అభినందనలు అందుకొన్నది

ఇటీవల కార్పొరేషన్ వ్యాపారపరిధిలో వ్యవహారాలను పొగించినట్లు కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సి ఆర్ సుందరం తెలియజేశారు

ఖారీపరిశ్రమలకు అనుబంధముగా వుండే పరిశ్రమలను పెంపొందించడము కార్పొరేషన్ కర్తవ్యాలలో ప్రధానమైందనీ చిన్న వస్తువులు, సౌకర్యవస్తువులవుత్పత్తిని విరమించి వానిని లఘుపరిశ్రమలకు వదలిపెట్టవలసిందిగా ఖారీపరిశ్రమలకు విజ్ఞప్తి చేస్తుందనీ సుందరం చెప్పారు

ఢిల్లీ, రాజకోట, హైదరాబాదులలో ఇప్పుడు వున్నటువంటి ప్రోటోటైపు కేంద్రాలు మరికొన్నింటిని ఏర్పాటు చేయదలచినట్లుకూడా శ్రీ సుందరం తెలియజేశారు ఈ కేంద్రాలలో కార్పొరేషన్ అవసరాలకు వాని నిర్వహణకు మాత్రము పరిమితమైవుండని అన్నారు

మద్రాసు ఫ్యాక్టరీలో 592 రైలుపెట్టెలు

ఈ ప్రణాళికలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 తృతీయ ప్రణాళికాకాలంలో పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తలా రు 1,64,000 విలువగల 592 బ్రాడ్ గేజ్ రైలుబండ్లను ఉత్పత్తి చేయటానికి ఉద్దేశింపబడిందని నేడు లోక్‌సభలో రైల్వే సహాయమంత్రి శ్రీ యస్ వి రామస్వామి ఒకప్రశ్నకు సమాధానంగా తెలపడిచేశారు తొలి ప్రోటోటైపు రైలుబళ్ళ తయారీ ముగిసింది రైలు పెట్టెల లోపల పరుపులు, మెత్తలు అమర్చే పని జరుగుతున్నది

అమెరికా 'శనిరాకెట్'

గగనంలో 'గంగను' చిమ్మిన అద్భుతఘట్టం

కేప్ కానవ్‌రాల్, ఫ్లోరిడా, ఏప్రిల్ 26: ప్రపంచం రాకెట్‌లలో కెల్లా శక్తిమంతమైనదీ, పెద్దదీ పరిశోధనలకు అనేకవసతులు కలదీ అయిన కాటరన్ (శని) మూడవ రాకెట్‌ను అమెరికన్ రోదసీ విజ్ఞాన పరిశోధకులు నేడు విజయవంతంగా ప్రయోగించారు, నీరు జరిపిన ప్రయోగాలలో ఇది రెండవది

162 అడుగుల ఎత్తుకల ఈ రాకెట్‌లో పెద్ద ఇంజన్‌లు ఎనిమిదికలవు వాటి అశ్వశక్తి మూడుకోట్లు

"శని ఘనరాకెట్" అగ్నిమయం కావలుతూ నీలి గగనంలో కెగసింది కొద్దిక్షణాలమీదట, ధూమి మీది కాస్త్రజ్వాలలు దానిని ప్రేల్చివేశారు అంతటితో, ధూమండలం నుంచి రాకెట్‌ను గమనిస్తున్నవారు దిగ్భ్రాంతితో ఉక్కిరిబిక్కిరి అయిపోయే సంఘటనజరిగింది రాకెట్‌లోని అంచెల నుంచి 90 టన్నుల నీరు జలపాతంలా పడింది మొదట గంగచిమ్మినదృశ్యం ఎంతైనా శోభాయమానంగా వున్నది మంచుకణాల మబ్బులా నీరు కమ్ముకొన్నది ఆ మేఘము అట్లాంటిక్ మహా సముద్రంమీదుగా పయనిస్తూంటే అమెరికన్ విమానాలు అనేకం మేఘ నిర్మాణంపై పరీక్షలు జరుపుతున్నవి

463 టన్నుల బరువుకల "శని ఘనరాకెట్" 10 టన్నుల బరువుకల పరిశోధనాపాత్రగిని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకలంతి శక్తిమంతమైనది

ఈ ప్రయోగసమయంలోనే మొట్టమొదటిసారి రోదసిలో ఉరుములు, మెరుపులతో కూడిన పెను తుఫాను సంభవించినట్లు అధికారులు తెలియజేశారు

జలవ్యాప్తి సమయంలో విద్యుచ్ఛక్తి జనించిందని, రెండు మూడు క్షణాలలోనే 10 మైళ్ల వ్యాసంకల సుడుబు ఏర్పడిందని పరిశోధకులు వెల్లడించారు

1964 లో మానవచోదిత రాకెట్ ప్రయోగం

రెండు అంచెల శని రాకెట్‌ను మానవుని అధీనంలోవుంచి ప్రయోగించడం 1964 ద్వితీయార్థంలో సంభవించగలదని కూడా తెలియజేశారు. మానవచోదిత రాకెట్‌లు పదికిపైగా ప్రయోగించబడవచ్చునని సూచించారు

అమెరికాకు చక్కెర 75% అమ్మకం

కలకత్తా, ఏప్రిల్ 25 నిన్న ఇచట ఒక బ్రోకరులో భారతి చక్కెర మిల్లుల సంఘం ఎగుమతి ఏకైకశాఖ 10,000 టన్నుల చక్కెరను అమ్మింది

ఈ మొత్తంతో అమెరికాతో భారత్ చేసుకున్న సప్తసంవత్సరాల అమెరికా ఎగుమతి చేసుకొన్నవి 50,000 టన్నుల చక్కెరలో 75 శాతంకన్నా ఎక్కువగానే అమ్మబడింది మిగతా సరకు మంగళవారం మే 1 న ఇంకొక బ్రోకరులో అమ్మివేయబడిందని ఈ ఏకైక ప్రతినిధి ఒకరు తెల్పారు.



హిందీ 'సావిత్రి' చిత్రంలో నాయికాపాత్ర ధరించిన కుమారి సుచేతకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ 'సావినీర్' బహూకరించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor: S Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5703

రెండవ కడపటి వారము — సైలెక్టులో
కోలా మ॥ 2-30 సా॥ 6: రాత్రి 9-45 గంటలకు
ప్రకాశ్‌వారి గొప్ప పౌరాణిక చిత్రము
రేణుకాదేవి మహాత్మ్యం (తెలుగు)
(పరశురామావతారం)
నటీనటులు శ్రీ వరలక్ష్మి జమున, కృష్ణకుమారి జగ్గయ్య గుమ్మడి రమణారెడ్డి
డైరెక్షన్ శేషన్ ప్రకాశరావు
ఆదివారం ఉ॥ 10 గంటలకు నారదనారది (తెలుగు)

నేడే చూడండి
మ్యాట్నీతో ప్రారంభం!
తల్లి కర్తవ్యము ఏమిటి?
ఒకే పోలిక కలిగిన ఇద్దరు కుమారులు ఒకడు హంతకుడు, మరియొకడు నిర్దోషి హంతకునిమీదనే తనకు అతి ప్రేమ హంతకుడెవరో తనకుతప్ప మరెవరికీ తెలియదు తల్లి కర్తవ్యము ఏమిటి?
మహేష్ పిక్చర్సువారి
మైఁ చోర్ మేరా భాయ్
అమిత మెహమూద్ నదీరా నజీర్ హుస్సేన్
లలితా పవార్ ముక్రీ హెలెన్
మ్యూజిక్ సి అర్జున్ — డైరెక్షన్ ధర్మకుమార్
రిలీజ్: శ్రీ దుర్గా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
శ్రీనివాస మహల్ విజయవాడ

ప్రియ మిత్రమా నీ భార్య టినోపాల్ ఉపయోగించదా?
మీ శర్టయొక్క కాలరు అంచు గత ఏమిటి? ఒక్కొక్కప్పుడు శుభ్రమైన గుడ్డలు కూడా ఎరుపు దూళితో విచిత్రంగా వుంటాయి తెలుపునూలు గుడ్డలను రేయాన్ గుడ్డలను ఉతకడంతో చేసినకొద్దీ అవి మీరు గమనిస్తారు ఉతకిన తరువాత టినోపాల్ పెట్టిన అది అద్భుతంగా ఎంత తెల్లగా ఉంటాయో చూడండి! మీ దాకలి వానిని కూడా దీనినే ఉపయోగించమని చెప్పండి జాగ్రత్తగా వుండుకోండి .. ప్రతివారున్ను టినోపాల్ ని ఉపయోగించమన్నారు.
టినోపాల్ కి ఆర్ గెయిగి ఎస్ ఎ బెస్లి స్విట్జర్లాండ్ వారి తయారుచేయు దివ్య శ్రేష్ఠ మూర్కు
కంచెము టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును
కనుగొనుటకు: సుహృద్ గెయిగి లిమిటెడ్ బాంబే
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గెయిగి ట్రేడింగ్ లిమిటెడ్ పి ఓ బాక్సు నెం 965 బొంబాయి 1
YSL BISTA/3-62. 180

మద్రాసు క్రౌన్‌లో నేడే విడుదల
అన్నపూర్ణా వారి
ఇద్దరు మిత్రులు
నిర్మాత: D.మధుసూదనరావు B.A. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు సంగీతం: S.రాజేశ్వరరావు
ELEGANT